సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 పేజీలు 8



మార్కాపురం ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి వ్యవసాయ ఆధారిత ఆర్థిక కేంద్రంగా మార్చి, హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంతో పశ్చిమ ప్రాంత రైతాంగంలో ఆశలు చిగురించాయి. ఎన్నో ఏళ్లు కరువుతో సాగు, తాగు నీటికి తల్లడిల్లే పశ్చిమ ప్రాంతం వచ్చే జులై నాటికి వెలుగొండ ప్రాజెక్టు మొదటి దశ టన్నెలు పూర్తి చేసి సాగు నీరు ఇస్తానని సీఎం హామీతో ఈ ప్రాంతం కొత్త ఊపిరి పోసుకోనుంది. పండ్ల తోటలకు ప్రసిద్ధిగా ఉన్నమార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాలు.. హార్టికల్చర్ హబ్ (ఉద్యాన పంటల కేంద్రం)గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం శుభపరిణామమని ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పశ్చిమ ప్రకాశానికి కొత్త ఊపిరి

# హార్టికల్చర్ హబ్

- హార్టికల్చర్ హబ్‌తో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ
- పారిశ్రామిక కేంద్రంగా మారనున్న ముఖచిత్రం
- ఉద్యాన పంటలకు జాతీయ మార్కెట్ దారి
- మధ్యవర్తుల పాత్ర తగ్గి, నేరుగా మార్కెటింగ్ అవకాశాలు పెరుగుదల
- నిల్వ సదుపాయాల వల్ల నష్టాలు తగ్గింపు, ధరలు మెరుగుదల
- నాణ్యమైన ఉత్పత్తులతో జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు
- వలసలకు చెక్, వేలాది యువత, మహిళలకు స్థానిక ఉపాధి అవకాశాలు
- మార్కాపురం క్లస్టర్‌కి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్‌తో ఉరిస్తున్న ఆశలు





సూర్యప్రతినిధి, మార్కాపురం

పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం జిల్లా ప్రాంతం భౌగోళికంగా నల్లమల అడవులకు సమీపంలో ఉండటం వల్ల ఇక్కడ మెట్ట పంటలు, ఉద్యానవన పంటలు సమతుల్యంగా సాగవుతాయి. వాతావరణం, నేలలు విభిన్నంగా ఉంటాయి. ఈ ప్రాంత వాతావరణం ఉత్తర భారతదేశాన్ని పోలివుంటుంది. ఉద్యాన పంటల సాగుకి ఈ ప్రాంతం అత్యంత అనుకూలమని శాస్త్రవేత్తలు పరిశోధన ద్వారా నిర్ధారించారు. ఈ ప్రాంత రైతులు వ్యక్తిగత అవసరాల కోసం ఉద్యాన పంటలను సాగు చేస్తుంటారు. వీటిని వాణిజ్యసరళిలో సాగు చేయడం లేదు. రైతుల ఆర్థిక ప్రగతి కోసం సంతృప్తికరమైన ఆదాయం వచ్చేలా ప్రత్యామ్నాయ పంటలను సాగు





చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడి నేలలు, వాతావరణాన్ని బట్టి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నది. అందుకే ఈ ప్రాంతాన్ని హార్టీ కల్చర్ హబ్‌గా తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

**కనిగిరి ప్రాంతం ..**

కనిగిరి ప్రాంతం ప్రధానంగా మెట్ట ప్రాంతం కావడంతో, ఇక్కడ తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యత ఎక్కువ. అత్యంత ప్రధానమైన పంట. వర్షాధారంగా పండే ఈ పంట ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర

మిగతా 8లో

## కార్యకర్తలే అధినేత టిడిపి సిద్ధాంతం: మంత్రి సవిత

**కూటమి సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్సీ చిరంజీవి**

**కాఫీ కబుర్లులో దర్శి క్లస్టర్ ఇన్‌ఛార్జిలు**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సవితా దిశనిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవితమ్మ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే అధినేత అన్నది టీడీపీ

మిగతా 6లో



## ప్రతి అధికారి క్వాలిటీతో క్లారిటీగా పని చేయాలి

**నిర్దేశించిన లక్ష్యాలు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి**

**నెల తర్వాత నిజాంపట్నం మండలం టాప్3లో ఉండాలి**

**అధికారులు సమన్వయంతో పోటీతత్వంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్**

సూర్యప్రతినిధి, బాపట్ల

మండల స్థాయి అధికారులు అందరు పనిచేయాలి, పని చేయని అధికారులతో నేను పనిచేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. నిజాంపట్నం మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులకు నైపుణ్యాలు మెరుగు పరిచే ప్రత్యేక శిక్షణ (వర్క్‌షాప్) కార్యక్రమాన్ని బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ నందు మండల ప్రత్యేక అధికారి,తహశీల్దార్, ఎంపిడిఓతో కలసి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు అందరు పనిచేయాలి, పని చేయని




అధికారులతో నేను పనిచేయించడం జరుగుతుందని, ప్రతి అధికారి క్వాలిటితో క్లారిటీగా పని చేయాలన్నారు. ప్రతి అధికారి పని చేసే సమయంలో, పని దినాలలోనే బాగా పని చేయించడం జరుగుతుందన్నారు. వెనుకబడానికి గల కారణాలు, నెగటివ్ ఉందంటే ఎందుకు నెగటివ్ ఉందని పరిశీలించుకోని ఒక ప్రణాళిక తయ్యారు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బంగారు కుటుంబాలు పూర్తి

మిగతా 6లో



## సాదక్‌లు ఉద్యమించాలి

**సభ్యత్వ నమోదులో ప్రకాశం జిల్లాను టాప్‌లో నిలపాలి**

**జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపు**

వివరాలు 8లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ప్రమాదకరంగా కొమ్మమూరు కాలువ వంతెన

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని కొమ్మమూరు కాలువ పైన వంతెన శిలావస్థలోకి చేరిందని స్థానిక ప్రజలు అంటున్నారు. వంతెన నిర్మించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవని అంటున్నారు. వంతెనపై రైలింగ్ విరిగిపోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని అంటున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం కుండా పయనిస్తూ ఉంటాయని వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా కాలువలోకి పడిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఎటువంటి ప్రమాదం జరగకముందే వంతెన పై రైలింగ్ మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.



## పర్చూరు ఇందిరాకాలనీలో విస్తృత తనిఖీలు

పర్చూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు పర్చూరు ఎస్సై పులి గోపి తన సిబ్బందితో పర్చూరులోని ఇందిరా కాలనీలో గురువారం తెల్లవారుజామున విస్తృత తనిఖీలు నిర్వహించారు. పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని పత్రాల పరిశీలన అనంతరం వాహనాలను తిరిగి అప్పగించామని అనంతరం సత్ ప్రవర్తనతో ఉండాలని ఇందిరా కాలనీ యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో. ఏఎస్ఐ సురేష్ రెడ్డి. శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అద్దంకిలో టౌన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

అద్దంకి, మేజర్‌న్యూస్: అదానీ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.3.30 కోట్ల అంచనాతో చేపట్టిన టౌన్ హాల్ నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. భవానీకూడలి సమీపంలో గతంలో గల రీడింగ్ రూం 17 సెంట్ల విస్తీర్ణంలో వివిధ రకాల నాటక ప్రదర్శనలు జరిగేవి. దీన్ని ఆధునీకరించేందుకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో అదానీ సంస్థ టౌన్ హాల్ నిర్మాణానికి రూ.3.30 కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు అంగీకరించారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర మాట్లాడు తూ అద్దంకి రంగస్థల కళాకారుల చిరకాల కోరిక అయిన టౌన్ హాల్ నిర్మాణం ఏడాది కాలంలో పూర్తి అవుతుందని వెల్లడించారు. కార్యక్రమానికి మున్సిపల్‌చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లతోపాటు వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రతిభచాటిన పెదగోళ్లపాలెం విద్యార్థులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మాతృభాష ఉత్సవాలలో పెదగోళ్లపాలెం జడ్పి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయురాలు పి.సుభాషిణి అన్నారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన పద్య పఠనంలో చిమటా త్రివేణి ద్వితీయ స్థానంను, పేరలి సహస్ర వ్యాచరచనలో ప్రతిభకనబరచగా జిల్లా విద్యాశాఖాధికారులు విద్యార్థులను,ప్రోత్సహించిన మాతృభాష ఉపాధ్యాయులు నాగరాజును అభినందించారు. అభినందించిన వారిలో ఎస్ ఎం సి చైర్మన్ సుస్మిత కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బొమ్మన బోయిన సాంబయ్య,పమిడి భాస్కరరావు, ఉపాధ్యాయులు మల్లిఖార్జునరెడ్డి, శ్రీనివాసరావు, బాపూజీ,అదంబి,హేమలత, వెంకటేశ్ పాల్గొన్నారు

# సౌర విద్యుత్తు ఉత్పత్తి, వినియోగం పెరిగేలా చర్యలు: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామం పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ప్రధా నమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామాల పథకాన్ని ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయాలన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేసి



నట్లు తెలిపారు. ఆ గ్రామాలలో నూరు శాతం సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పొందితే ఆదర్శ గ్రామంగా ప్రకటించాలన్నారు. బాపట్ల నియోజకవర్గం కింద పిట్టలవానిపాలెం మండలం పిట్టలవానిపాలెం గ్రామంలో 12,036 గృహాలకు సూర్యఘర్ వర్తింపచేయాలన్నారు. చీరాల నియోజ కవర్గం కింద వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో 16,931 గృహాలకు సూర్యఘర్ వర్తిం పచేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గం కింద కారంచేడు మండలం కారంచేడు గ్రామంలో 11,667 గృహాలు, రేపల్లె నియోజకవర్గం కింద చెరుకుపల్లి మండలం కనగాల గ్రామంలో 7,192 గృహాలు, వేమూరు నియోజకవర్గం కింద చుం డూరు మండలం యడ్లపల్లి గ్రామంలో 8,300 గృహాలకు సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు.

## కళాశాలలో ఉపాధి కల్పనా కోర్సులు: కరస్పాండెంట్



నగరం, మేజర్‌న్యూస్: తీర ప్రాంత నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కళాశాలలో ఉపాధి కల్పనా కోర్సులు నిర్వహిస్తున్నామని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. గురువారం కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో నిర్వహించిన ఉద్యోగాల మేళాలో టెక్నికల్, నాన్ టెక్నికల్, కోర్ రంగాల్లో 22 ప్రముఖ బహుళ జాతి కంపెనీల్లో 1450 పైచిలుకు ఉద్యోగ ఖాళీలు భర్తీకి సుమారు 2500 మందికి పైగా నమోదు చేసికున్నారు. బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ ఉద్యోగాలకు నమోదుచేసికున్న వారిలో 765 మంది అర్హత కలిగివుండగా, 290 మందిని వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక య్యారన్నారు. మరో 283 మంది షార్ట్ లిస్టు చేయటం కళాశాలకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. మాధవి, ప్లేస్‌మెంట్ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో భట్టిప్రోలు విద్యార్థుల ప్రభంజనం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ మాతృ భాష దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లా స్థాయిలో బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు ఇటీవల నిర్వహించబడిన పోటీలలో భట్టిప్రోలు మండల విద్యార్థులు బహుమతుల సునామిని సృష్టించారు.తెలుగు పద్య పఠనంజిల్లా ప్రథమ స్థానం లో సూరేపల్లి విపిఎన్జీఎస్ఎం పాఠశాలకు చెందిన పడపల నీహారిక(8)తరగతి,ఈమె తెలుగు వ్యాసరచన లో ద్వితీయ స్థానం,తెలుగు కథా కథనం లో ద్వితీయ స్థానం సాధించి మొత్తం మూడు బహుమతులు పొందింది. తెలుగు వ్యాసరచన లో జిల్లా ప్రథమ స్థానం సూరేపల్లి వి పి అండ్ జి ఎస్ ఎమ్ హై స్కూల్యఅగళ్ళ మౌనిక(8)సాధించింది.తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల నుండి బోయన నాగ జ్యోతి(9)తెలుగు కథా కథనం లో జిల్లా ప్రథమ స్థానం సాధించగాషేక్ సమీర్(6) ఇంగ్లీష్ కథా కథనం లో జిల్లా తృతీయ స్థానం సాధించింది.సూరేపల్లి మండల పరిషత్ పాఠశాల హెచ్ ఈ కి చెందిన నన్నెపాగ తేజిత(4)తెలుగు పద్య ధారణలో ద్వితీయ స్థానం సాధించింది ఈ సందర్భంగా ఈవిజయాలు సాధించిన విద్యార్థులను వారి వెంట నిలిచిన పడవల కిషోర్, పప్పులు దీప్తి, కూచిభొట్ల శ్రీనివాసశర్మ లను భట్టిప్రోలు మండల విద్యాశాఖాధికారులు పి.లాజర్,నీలం. దేవరాజులు అభినందనలు తెలియజేశారు.

## విజేతలుగా బాపట్ల ఉమెన్స్ ఇంజినీరింగ్ విద్యార్థినులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ బాపట్ల విద్యార్థినులు మరో విశిష్ట విజయాన్ని సాధించారు. గురువారం అమ్రీత విశ్వ విద్యాపీఠం , అమరావతి క్యాంపస్‌లో నిర్వహించిన హ్యాక్ ఎక్స్ అమ్రిత 2.0 హ్యాకథాన్‌లో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు బేబీ షార్క్ ఓపెన్ ట్రాక్ విభాగంలో విజేతలుగా నిలిచింది. సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం ఆధారంగా నిర్వహించిన ఈ హ్యాకథాన్‌లో మా విద్యార్థినులు ప్రతిభ కనబ రిచి మొదటి బహుమతిని కైవసం చేసుకు న్నారు. విజేతలైన జట్టుకు రూ.10,000/- నగదు బహుమతి అందజేశారు.విజేతలైన జట్టు ఫైనల్ ఇయర్ కొమట్ల నాగలక్ష్మి, గడా సత్య 3వ సంవత్సరం ఎం.తను శ్రీ,3వ సంవత్సరం కె. ప్రియాంక,కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు విజేతలైన విద్యార్థినులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 8న మండల సమావేశం

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల సర్వ సభ్య సమావేశం మార్చి 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుసుమకుమారి తెలియజేశారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో నెలకొన్న సమస్యలను, వాటి పరిష్కార మార్గాలను ఈ సమావేశంలో ప్రముఖంగా చర్చించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని, సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘం అధ్యక్షులు హాజరు కావాలన్నారు.



## మాస్ కాపీయింగ్ జరగడానికి వీలులేదు: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చీరాల వి.ఆర్.ఎస్.అండ్ వై.ఆర్.ఎన్. కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఆ పరీక్షా కేంద్రంలో ప్రతి గదిని ఆయన తనిఖీ చేశారు. మాస్ కాపీయింగ్ వంటివి జరగడానికి వీలులేదన్నారు. ఆ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 322 మందిని కేటాయించగా విద్యార్థుల హాజరుపై కలెక్టర్ ఆరా తీశారు. ముగ్గురు గైర్హాజరైనట్లు కళాశాల ప్రధానాచార్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. పోలీసుల బందోబస్తు, భద్రత ఏర్పాట్లు, వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

## మాతృ, శిశు మరణాలను అరికట్టాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**



మాతృ, శిశు మరణాలను అరికట్టేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్వస్థ కార్యక్రమంలో భాగంగా మాతృ శిశు మరణాలు అరికట్టడంపై వైద్యాధికారులతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రక్తహీనతతో హై రిస్క్ ఉన్న గర్భిణులపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల్లో రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ కాన్పులు జరిగేలా డాక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పుల సమయంలో ఆపరేషన్ అరికట్టగలిగితే మాతృ శిశు మరణాలను నియంత్రించగలమన్నారు. ఈ విషయాలపై వైద్యులకు అవగాహన కల్పించి సాధారణ కాన్పులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పౌష్టికాహారంపై కౌమారదశ నుంచి అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు ముందస్తుగా రక్త పరీక్షలు చేయాలన్నారు. నాణ్యమైన పోషకాహారం తీసుకుంటే రక్తహీనత నివారించవచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, కమిటీలను వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

పర్చూరు. మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2024 ఏప్రిల్ ఒకటి నుండి 2025 మార్చి 31 వరకు 26 గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పథకం నివేదిక సభ స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు ఉదయం 10 గంటలకు శుక్రవారం జరుగుతుందని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. వేదిక సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.






## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి

చీరాల మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని విజయనగర్ కాలనీ సమీప జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల గుంటూరు ప్రైవేట్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న బోయ సహస్ర (21) గుంటూరు నుండి చీరాల వైపు స్కూటీపై వస్తుండగా ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సహస్రకు తీవ్ర గాయాలు కాగా సమీపంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. సహస్రతో పాటు స్కూటీపై వస్తున్న అఖిల్ అనే యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచార అందుకున్న చీరాల రెండు పట్ల సీఐ నాగభూషణం సంఘటన స్థలాన్ని పరి శీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హోటల్‌లో అగ్ని ప్రమాదం

### రూ. 5 లక్షల ఆస్తి నష్టం



చీరాల మేజర్ న్యూస్: చీరాల పట్టణంలోని పేరాల ప్రాంతంలో ఉన్న గ్రీల్లాండ్ రెస్టారెంట్ లో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటల కారణంగా రెస్టారెంట్ లోని ఫర్నిచర్, విద్యుత్ పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రెస్టారెంట్ యజమాని తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటనలో సుమారు రూ. 5లక్షల ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం గానే ఈ అగ్ని ప్రమాదం సంభవించిందని గుర్తించారు.

## బాలికల హాస్టల్ నిర్మాణం పూర్తి చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీమకుర్తి బాలికల సంక్షేమ హాస్టల్ నిర్మాణము వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపు పూర్తి చేయాలనీ సిపిఎం బృందం ప్రభుత్వాన్ని కోరుతుంది. భవన నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని బృందం పర్యటించి పనులను పరిశీలించింది. అద్దె భవనం నుండి పిల్లలు స్కూలుకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే ప్రభుత్వం నిధులు పూర్తిస్థాయిలో కేటాయించి భవనం విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి నిర్మాణాలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే బాలికల హై స్కూల్లో పిల్లలు ఆడుకోవడానికి సరైన ఆట స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.ఆంజనేయులు, తొట్టెంపూడి రామారావు, పొత్తూరి సురేషు, నాగయ్య, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం: ఎస్పీ



సూర్య ప్రతినిధి, బాపట్ల: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగినదని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, బాపట్ల ఇన్-చార్జ్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ పర్యవేక్షణలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గురువారం తెల్లవారుజాము నుండి ఉదయం 8 గంటల వరకు పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల టౌన్ సీఐ ఆర్. రాంబాబు నేతృత్వంలో, ఎస్సైలు ఎం. విజయ్ కుమార్, షేక్ నస్రీన్, 20 మంది సిబ్బందితో కలిసి రాజీవ్ గాంధీ కాలనీలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాత్మాజీపురం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గంజాయి వంటి మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలు గురించి ప్రజలకు వివరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ముఖ్య ఉద్దేశంతో ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసితే వెంటనే స్థానిక పోలీసులకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డికి దశదిన కర్మలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల టిడిపి నాయకులు ఇటీవల హార్ట్ ఎటాక్‌తో మృతిచెందగా తాళ్లూరు పట్టణం లోని వారి నివాసం వద్ద కీ.శే.యిడమకంటి శ్రీనివాస రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ వారితోపాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కడియాల రమేష్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, రాష్ట్ర నాటకళా పరిషత్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపి ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి, వి.సుబ్బయ్య, ఆర్.వెంకట్రావు, పిన్నిక రమేష్, కైపు రామకోటిరెడ్డి, గొల్లపూడి వేణుబాబు, తాళ్లూరు గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకా రెడ్డి, నారి పెద్ది కల్యాణ్ చక్రవర్తి, పుట్టా నరసింహారావు, వెలుగు సుబ్బారావు, కుమ్మిత వెంకట రెడ్డి, సాగర్, పెరిరెడ్డి డానీ, రాయుడు, వై.కాశిరెడ్డి, నాగి రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు కూటమి పాల్గొన్నారు.

# టైలర్‌కు ఎమ్మెల్యే ముత్తుముల ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో టైలర్‌గా పనిచేస్తున్న కానుగుల విక్కీ నాగేశ్వరరావు(58) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని, వారి మృతదేహాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రజలతో మంచి అనుబంధం కలిగిన వ్యక్తి, ఇంటి పెద్దని కోల్పోవడం బాధాకరమని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు డాక్టర్ చిట్యాల వెంకటేశ్వరరెడ్డి, పార్లమెంటరీ ట్రెజరర్ అంబవరం శ్రీనివాస్ రెడ్డి, నంది శ్రీనివాసులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మార్కాపురం జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయండి

### సీఎంకు డాక్టర్ ఏలూరి వినతి



సూర్యప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: నూత నంగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి లేఖ రాశారు. ఈ మేరకు లేఖను సీఎంఓ అధికారులకు అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ఈ ప్రాంత రైతులు, యువతకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు లేఖలో డాక్టర్ ఏలూరి ఇలా ప్రస్తావించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అయిన మార్కాపురంను జిల్లాగా ప్రకటించి, మా ఆకాంక్షను నెరవేర్చినందుకు మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాము. ఈ క్రమంలో, నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాను మరింత అభివృద్ధి చేసే దిశగా ఈ క్రింది విన్నపాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఎంతగానో దోహదం చేస్తుంది. వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, మార్కాపురంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ ఏర్పాటుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని మిమ్మల్ని వినమ్రంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి లేఖలో ప్రస్తావించారు.

## 28న పింఛన్‌లు పంపిణీ: కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి మాసానికి సంబంధించిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌లను ఈనెల 28వతేదినే లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి1వతేదిన ఆదివారం వస్తున్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు పిభ్రవరి 28నే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పిభ్రవరి 28, మార్చి 2వతేదిలలో ఉదయం 6.30గంటలకే సచివాలయ సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది ప్రతి లబ్ధిదారుని వద్దకు వచ్చి నేరుగా పింఛన్ ఇస్తారని తెలిపారు. లబ్ధిదారులు ఎవ్వరూ కార్యాలయాల వద్దకు రావద్దని సూచించారు. 28న పింఛన్ తీసుకునేందుకు అందుబాటులోని లేనివారు ఎవరైనా ఉంటే వారికి మర్చి 2వతేదిన అందజేస్తామని వివరించారు. ముందస్తుగా చేపట్టనున్న ఈ కార్యక్రమం గురించి ప్రజలు గమనించాలని కోరారు.

## గుండెపోటుతో దళిత నాయకుడు తిరుపతిరావు మృతి



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు రాంనగర్ కాలనీకి చెందిన నల్లమల్ల తిరుపతిరావు(47) మృతి చెందారు. తిరుపతిరావు గత నాలుగు రోజుల నుంచి గుండె నొప్పితో బాధపడుతూ గుంటూరు లలిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతునికి భార్య సునీత, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తిరుపతిరావు మృతదేహాన్నికి నవతరం పార్టీ వ్యవస్థాపకులు లావు సుబ్రహ్మణ్యం పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన కామసాని



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం మార్కాపురంలో జరిగిన బహిరంగ సభలో రామిరెడ్డి సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, యువత పాత్రపై ముఖ్యమంత్రి కీలక దిశా నిర్దేశం చేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో రామిరెడ్డి చురుగ్గా పాల్గొంటున్న తీరును చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలని రామిరెడ్డికి సూచించారు. క్రమశిక్షణతో పనిచేసే నాయకులకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. సిఎం సూచనలపై కామసాని రామిరెడ్డి స్పందిస్తూ అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తెలుగు దేశం పార్టీ అభి వృద్ధికి, బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

**డాక్యుమెంటు పోయినది**

చెంగలశెట్టి పద్మ అను నేను ఒంగోలు వాసిని. 08.02.2026 తేదీన ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్డులో స్కూటీపై వెళుతున్న క్రమంలో నా ప్లాట్‌కు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్ సర్వే నం. 98/23బి1, డాక్యుమెంట్ నెంబర్ : 2892/2006 సంతనూతలపాడు ఎస్ఆర్ఓ, గల కవర్ ఎక్కడో జారిపడి పోయింది. విషయాన్ని గమనించి డాక్యుమెంట్ ఉన్న కవర్ ను వెతకగా ఎక్కడా కనిపించలేదు. ఎవ్వరికైనా తమ డాక్యుమెంట్ కలిగి ఉన్న కవర్ దొరికిన యడల సెల్ నం : 9989756146కు సంప్రదించగలరు.

ఇట్లు: చెంగలశెట్టి పద్మ, ఒంగోలు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనగాని

రేపల్లె, మేజంన్యూస్: ఉప్పూడి రోడ్ లోని శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవలు సందర్భంగా గురువారం స్వామివారికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించి ఆశీస్సులను అందజేశారు.



## జిల్లా కోర్టుకు భూముల పరిశీలిన

**సూర్యప్రతినిధి, బాపట్ల**

జిల్లా కేంద్రం లో జిల్లా కోర్టు భవనాల సముదాయం నిర్మాణానికి సంబంధించి అవసరమైన ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు భవనాల సముదాయకు సంబంధించి నిర్మాణము కోసం జిల్లా కేంద్రంలోని ఎస్టేట్, జమ్మలపాలెం గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ఆర్డీఓ,తహశీల్దార్ లతో కలసి గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీ ఓ పి.గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా,మండల సర్వేయర్, వి ఆర్ ఓ,ఏ ఆర్ ఏ లు ఉన్నారు.



## దొడ్డ శేషాద్రిని అభినందించిన సీఎం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్. కెనాల్ పనులకు శంకుస్థాపనకు వచ్చిన తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ఎర్రగొండపాలెం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హెలిప్యాడ్ వద్ద కలిసే అవకాశం కల్పించిన మన యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు దొడ్డ శేషాద్రి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా కొల్లిపర వారి వివాహ వేడుక

కనిగిరి, మేజర్‌న్యూస్: శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం అర్చకులు కొల్లిపర శ్రీకృష్ణ శర్మ కుమార్తె వివాహా వేడుక మద్దిపాడులో గురువారం జరిగింది. వివాహ వేడుకలో కెబిఆర్ కళాశాల ఇంజనీర్ నిమ్మల శ్రీనివాసులు, సూర్యదిన పత్రిక కనిగిరి ఆర్సీ ఇం చార్జి పట్నం తిరుపతయ్య, బిజేపి జిల్లా నాయ కులు ఇండ్లా సత్యం, తోట రమణయ్య, మన్నేపల్లి శ్రీనివా సులు, సోమిశెట్టి రాములు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు పవిత్ర యజ్ఞం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముస్లింల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డుకు, రూ.10 లక్షల నిధులతో ఆ గ్రామంలోని మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ గురువారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులకు టిడిపి నాయకులు, ముస్లిం సోదరులు మహిళలు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. మసీదు ప్రహరీ గోడ నిర్మాణంకి డాక్టర్ లక్ష్మి శంకుస్థాపన చేశారు.





అనంతరం డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మసీదులో మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. గొట్టిపాటి లక్ష్మిని ముస్లిం మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, శంకర రాఘవరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, టిడిపి నాయకులు దేవినేని కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రావులపల్లి వీరాంజి, మండల ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ వేముల జానకి రామయ్య, కాటూరి సుబ్బారావు, ఎంపీటీసీ సిహెచ్. వెంకటేశ్వరరావు, ముస్లిం నాయకులు షేక్ అబ్దుల్ కరీం, షేక్ జాన్ బాషా, దేనువకొండ బాలఖాసిం, ఆలమూరి సిరం జిబి, టిడిపి నాయకులు మేదరమెట్ల వెంకటరావు, ఇందూరి పిచ్చిరెడ్డి, పందుగుల శ్రీనివాస్ రెడ్డి, గజ్జల సుబ్బారెడ్డి, తాతపూడి తెల్ల య్య, పాశం వెంకటేశ్వరరావు, మేదరమెట్ల కొండలరావు, గంగినేని శేషగిరిరావు, కూరపాటి నారాయణస్వామి, గుద్దేటి చిన్న నారాయణరెడ్డి, ఇంద్రసేనారెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణే ధ్యేయంగా చంద్రబాబు సుపరిపాలన: వేగేశన

బాపట్ల మేజర్‌న్యూస్: నవ్యాంధ్రప్రదేశ్ అభ్యుదయానికి, ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడడంలో చంద్రబాబు కి ఉన్న నిబద్ధతను ప్రశంసిస్తూ, రోడ్డు భద్రతపై కీలక ప్రతిపాదన చేశారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి పౌరుడి ప్రాణం అత్యంత విలువైనదని, వారి రక్షణ కోసం వినూత్న చట్టాలు తీసుకురావడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి



ఆదిత్యనాథ్ అమలు చేస్తున్న నో హెల్మెట్ నో ఫ్యూయల్ నిబంధనను ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రవేశపెట్టాలని, తద్వారా ద్విచక్ర వాహనదారుల మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన సూచించారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం తపించే సీఎం, ఈ నిబంధనను పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తే అది వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ఉంటేనే ఇంధనం ఇచ్చే పద్ధతి ద్వారా వాహనదారుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని, ఇది ప్రభుత్వ ఆశయమైన 'సురక్షిత ఆంధ్రప్రదేశ్' నిర్మాణానికి దోహదపడుతుందని వివరించారు. ముఖ్యమంత్రి సమర్థవంతమైన పాలనలో ఈ చట్టం త్వరితగతిన కార్యరూపం దాల్చుతుందని, బాపట్ల నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు, నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వయోజనుల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

వయోజనుల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. అక్షరాంధ్ర కార్యక్రమాల అమలుపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం ఆయన హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. వయోజనులకు అక్షరాభ్యాసం జరిగితేనే అక్షరాస్యతలో రాష్ట్రం, జిల్లా ముందుకు వెళ్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 65 వేల 158 మంది వయోజనులకు అక్షరాభ్యాసం చేయడం లక్ష్యమన్నారు. వయోజనులకు అక్షర జ్ఞానం నేర్పాలన్నారు. మార్చి 15వ తేదీన మొదటి దశలో అక్షరాభ్యాసం పొందిన వారికి చివరి పరీక్షలు ఉంటాయన్నారు. ఇందు కొరకు జిల్లాలో పరీక్షా కేంద్రాలు



ఏర్పాటు చేయాలని, పరీక్షలు సమర్థంగా నిర్వహించాలన్నారు. వయోజనులకు విద్యాభ్యాసం చేస్తున్న వాలంటీర్లతోపాటు ఉపాధ్యాయులతో శిక్షణ తరగతులు నిర్వహించేలా చూడాలన్నారు. వయోజనుల హాజరు నూరు శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్క్ షీట్ వినియోగంలో మార్టూరు శిక్షణ కేంద్రం వెనుకబాటుపై ఆరా తీశారు. గైర్హాజర్ నివారించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో అందరూ అక్షరాస్యత సాధించే దిశగా ఎదగాలన్నారు. అవగాహన కార్యక్రమాలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పీడీ బి.సింగయ్య, వయోజన విద్య అధికారి ఆంజనేయులు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునా థరెడ్డి, అనుబంధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# 'సాగర మిత్రలను కొనసాగించండి'

రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న సాగర మిత్రలను కొనసాగించాలని రాష్ట్రవ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక పాడిపరిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ని ఆంధ్రప్రదేశ్ సాగర్ మిత్ర యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి నాగరాజు రాష్ట్ర సాగర మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ తరపున వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సాగర మిత్రుల సేవలు మార్చి 31వ తేదీతో ముగియనున్నాయని రెండు నెలల ముందే నోటీసు కూడా జారీ చేశారూ మమ్మల్ని ఆకస్మాత్తుగా నిలిపివేయడంతో పీఎంఎం ఎస్వీ కింద సాధించిన ప్రగతిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని



సాగర్ మిత్ర సభ్యులను కొనసాగించేలా చూడమని అడగగా మంత్రివర్యులు కేంద్రం నుంచి బడ్జెట్ రాగానే మిమ్మల్ని మాత్రమే కొనసాగిస్తాము అని చెప్పి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి మహేష్ పి నవీన్ ఓ రవి వర్మ వి హర్ష ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

కనిగిరి, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా మహిళలను సర్వైకల్ క్యాన్సర్ బారి నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా



14 ఏళ్లు పైబడిన బాలికలకు ప్రత్యేక హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పివి) టీకాను అందించనున్నట్లు తెలిపారు. హెచ్‌పివి వైరస్ కారణంగా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఈ టీకా ద్వారా ఆ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారని పేర్కొన్నారు.



## జాతరలో ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని దొండపాడు గ్రామంలో గురువారం పెద్దమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయానే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్ని అమ్మవారికి పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామానికి ఎటువంటి కీడు జరగకుండా మేలు జరగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, నాగులపాటి శివకోటేశ్వరరావు, బసవయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్విస్‌లో క్రీడా పోటీలు

**మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహణ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, మేరా యువ భారత్, యువజన వ్యవహారాలు, క్రీడా మంంత్రిత్వ శాక సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, షార్ట్ పుట్, పరుగు పందెం నిర్వహించారు. వాలీ బాల్‌లో 8 టీములు, ఖోఖోలో నాలుగు టీములు పోటీ పడ్డాయి. రన్నింగ్, షార్ట్ పుట్‌లో దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, ప్రెసిండెంట్ భక్తుల కిరణ్ చంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి నిర్వహకులు బహుమతులు అందజేశారు. విజేతలను కళాశాల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమనూరి గాయత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ క్రీడా పోటీలను క్విస్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్. వెంకట్రావు, స్పోర్ట్స్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్ పర్యవేక్షించారు.



# ఒంగోలులో మాదిగల ఆరామక్షేత్ర భవనాన్ని నిర్మించాలి

**ఎమ్మెల్యే దామచర్లకు సుజన్ మాదిగ బృందం వినతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో మాదిగలకు ఆరామ క్షేత్ర భవన నిర్మాణానికి స్థలం కేటాయించి, నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు విన్నమించారు. గురువారం ఒంగోలులోని ఆయన నివాసంలో సంఘ సభ్యులతో కలిసి దామచర్లకు వినతి పత్రం అందజేశారు. సొంత ఇల్లు లేని వారు, అద్దె ఇళ్ళల్లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగాలు, రోజువారి పనులు చేసుకొని జీవనం సాగించేవారు మృతి చెందిన సమయంలో, వారిని అద్దె ఇంటి యజమానులు వారి మృతదేహాన్ని కూడా ఇంటికి రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మకాండలు జరిగే వరకు ఇళ్ళల్లో కూడా రాకుండా చేస్తున్నారని, దీనిని మానవతా సమస్యగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సంఘ సభ్యులు సూచించిన అంశంపై ఎమ్మెల్యే దామచర్ల సానుకూలంగా స్పందించారు. మాదిగల ఆరామ క్షేత్ర భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కలల దండోరా పత్రిక ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, తేళ్ల జయరాజ్, బక్కా ఆనంద్, నారాయణ, మందా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పని తీరు మెరుగుపడాలి

**జిల్లా బాలల సంక్షేమ కమిటీ సమావేశంలో జేసి కల్పనాకుమారి**




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధ్యక్షతన గురువారం జిల్లా బాలల సంక్షేమకమిటి సమావేశం నిర్వహించారు. కొంత మంది సభ్యులు సమావేశానికి హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులపై సభ్యురాలు సుమనాశ్రీ పొంతనలేని సమాధానం చెప్పడంపై అసహనం వ్యక్తం చేశారు. సిడబ్ల్యుసి హాజరు అవుతున్న పిల్లలు -2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఎంత మంది ఉన్నారో వారి పూర్తి నివేదికలు ఫారం -16లో సమర్పించవల్సిందిగా ఆదేశించారు. సిడబ్ల్యుసి వారి పని తీరుపై అసంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి యన్. నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్ కుమార్, డిపివో ఫరూక్ బాషా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన చెక్కులను గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా మండలంలోని అయ్యలూరి వారిపల్లెకు చెందిన జి.రామచంద్రారెడ్డి కుమార్తె కల్పన, బోయమడుగుల పంచాయతీకి చెందిన కర్ణగుంట గురవమ్మ కుమారుడు మాల్యాద్రి, డిజిపేటకు చెందిన కోడూరి వేదవతిలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మ నబోయిన వెంగయ్య, పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శియన్.సి.మాలకొండయ్య, కె.వెంకటకొండయ్య, బత్తుల వెంకటాద్రి, షేక్ అబ్దుల్ ఖాదర్, చావా చంద్ర శేఖర్, తోట శ్రీరాములు, పసుపులేటి గురుకృష్ణ, పి.వెంక టేశ్వర్లు, కె.శ్రీనివాసులు, కొత్త తిరపతయ్య, పి.శ్రీహరి, వీరాంజనేయులు, పామూరు శ్రీను, రమణారెడ్డి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వదలండి.. ప్రజాసేవలపై దృష్టి పెట్టండి

**ఆన్‌లైన్ సేవల్లో లోపాలు ఉంటే చర్యలు తప్పవు: వీఆర్ఓలను నిలదీసిన జేసీ**

**పుల్లలచెరువు తహాశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జేసి పి.శ్రీనివాసులు**



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పరిపాలనను బలోపేతం చేసే క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివా సులు గురువారం పుల్లలచెరువు మండల తహాశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఆయన వివిధ విభాగాల పనితీరును పరిశీలించి రికార్డుల నిర్వహణ, భూ సంబంధిత సేవలు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అధికారు లను ప్రశ్నించారు. అధికారులు, సిబ్బందిని ఒక్కొక్కర్ని ప్రశ్నిస్తూ పనితీరును పరిశీలించిన జాయింట్ కలెక్టర్, పెండింగ్ సేవలను వెంటనే పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న సేవలను వెంటనే పూర్తిచేయాలని తహశీల్దార్,డిప్యూటీ తహ శీల్దార్‌లకు సూచనలు జారీ చేశారు. వీఆర్ఓల పనితీరును గురించి ప్రత్యేకంగా వారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో ఏ ఆధారాలతో ఆన్‌లైన్ అప్‌డేట్లు చేస్తున్నారో, ఫీల్డ్ ధృవీకరణ ఎంతవరకు సక్రమంగా జరుగుతోందో తెలుసు కున్నారు. రికార్డులు,ఆధారాలు సరైన విధంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. తనిఖీ అనంతరం కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్, కొత్త జిల్లా ఏర్పాటుతో ప్రజలకు వేగవంతమైన సేవలందించాల్సిన బాధ్యత పెరిగిందని తెలిపారు. సమయపాలన, పారదర్శకత, రికార్డు నిర్వహణలో ఎవ్వరూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ అశోక్ రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ పుల్లారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓలు, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

# సీఎంను కలిసిన వరికుంట్ల అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్రఅభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మార్కాపురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రిని అనిల్ కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరికుంట్ల అనిల్‌కుమార్‌ను ఆప్యాయం గా పలకరించి, పార్టీ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి యువత పాత్ర కీలకమని, భవిష్యత్తులో పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా అనిల్ కుమార్‌కు దిశానిర్దేశం చేశారు. అనంతరం వరికుంట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను క్రమ శిక్షణతో నిర్వహిస్తానని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

# రైజ్‌లో ఘనంగా ప్రారంభమైన ఫ్యూజన్ ఫెస్ట్ సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిస్ట్యూషన్స్ నందు ఈ నెల 26 నుండి 28 వరకు మూడు రోజుల పాటు రైజ్ ఫ్యూజన్-2026 ఫెస్ట్‌ను ఘనంగా ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజున తేదీన టెక్నికల్ ఫెస్ట్‌కు రాష్ట్రంలోని పలు కళాశాలల సంబంధించి విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా సుమారుగా 30 కళాశాలల నుండి 850 మంది పైగా విద్యార్థులు రిజిస్టర్ చేసుకొని పోటీలలో పాల్గొన్నారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేశారు. ఈ టెక్నికల్ పోటీలలో ఇంజినీరింగ్ విద్యార్థులకు సంబంధించి 5 విభాగాలు, ఎంబీఏ విద్యార్థులకు సంబంధించి మూడు విభాగాలలో పోటీలను నిర్వహించి. వారిలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ స్థానాలకు ఎంపిక చేసి వారికి నగదు, ప్రశంసా పత్రాలను అంద చేసినట్లు కళాశాల రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక తెలియచేశారు.




ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మేనె జ్మెంట్, ప్రిన్సిపాల్ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రా లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరి కరెస్పాండంట్ శిద్దా హనుమంతరావు, రాగ ఛైజీ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, వివిధవిభాగాలకు చెందిన విభాగాధిపతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## బధిరుల పాఠశాలలో ఘనంగా చప్పిడి వెంగళరావు జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు జన్మదిన వేడుకలు గురువారం ఒంగోలులో సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్థానిక గుడ్ న్యూస్ బధిరుల పాఠశాలలో చప్పిడి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మాల యువసేన ఆధ్వర్యంలో చప్పిడి వెంగళరావు జన్మదిన వేడుకలు జరిపారు. బర్తడే కేక్ కట్ చేశారు. అనంతరం చప్పిడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు దాసరి శివాజీ, రచయిత, కవి రెవ. చప్పిడి కోటేశ్వరరావు, మాలమహాసభ రాష్ట్ర కన్వీనర్ దండేల కృష్ణ, దళిత హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ ముప్పవరపు గోపి,మాల భేరి రాష్ట్ర అధ్యక్షులు మేడికొండ విద్యాసాగర్, దళిత సంఘాల నేతలు ఉన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు




మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మార్కాపురం జనసేన నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం వెంకట రమణ, తిరుమలశెట్టి మధు, కూరంగి రవి, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్, వీరిశెట్టి శ్రీనివాసులు, చాబోలు ఫణీంద్ర, ఇ.పిచ్చయ్య, రొడ్డ శ్రీను, వెలుగొండయ్య పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన అంగన్‌వాడీల రిలేదీక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై పోరాటాన్ని కొనసాగించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వై.సత్యవతి అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. అంగన్వాడీల వేతనాల పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరహారదీక్షలను ఆమె రెండో రోజు ప్రారంభించారు. మద్దిపాడు కొండేపి ఉలవపాడు, కందుకూరు ప్రాజెక్టుల నుండి 20 మంది మంది రిలే నిరహారదీక్షలు చేసారు. వారికి సంఘీబావంగా వందమంది అంగన్వాడీలు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా నాయకులు జి. వెంకటేశ్వర్లు, ఎం సుభాన్ పోలమ్మ, ప్రసన్న, మధురవాణి, తదితరులు నాయకత్వం వహించారు.

## సత్యనారాయణ స్వామి పూజలో శిద్దా లక్ష్మీపద్మావతి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకుడు దేవత మహానంది మల్లీశ్వరి దంపతుల కుమారుడు భారత్ తేజ, వెంకట లక్ష్మి సాత్విక నూతన వధూవరుల గృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మహానంది, మల్లీశ్వరి దంపతులు లక్ష్మి పద్మావతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

**జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు**

పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఎన్నో వ్యాధులను నివారించవచ్చని జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కొండ మూరు గ్రామ ఎస్సీ కాలనీని వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. కాలనీలో సైడ్ కాల వలు సక్రమంగా లేకపోవడం, కొన్నిచోట్ల రోడ్డుపైకి మురుగుపారటం, దుర్వాసనతో పాటు దోమలు కూడా అక్కడ ఉండటం ఆయన గమనించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, వెంటనే సైడ్ కాలువలు నిర్మించాలని, దోమలను నివారణ చేపట్టాలని కోరారు. బోర్ వెల్ లో నీరు సక్రమంగా రావటం లేదని దళితులు తెలియజేయడంతో ఆ బోర్డును పరిశీలించి వెంటనే దాన్ని రిపేర్లు చేయాలని కోరారు. వేసవికాలంలో కాలనీలలో నీటి ఎద్దడి లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పంగులూరు మండలంలో ఇప్పటికే 52 శాతం ఇంటి పనులు వసూలు చేశారని , ఇందుకుగాను 1.46 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. ఇంకా 48 శాతం



ఇంటి పనులు వసూలు చేయాలని, దీనికి స్పెషల్ డ్రైవ్ టీమ్లు ఏర్పాటు చేసి ఐదు రోజుల్లో వసూలు చేయాలని అధికారులను వెంకటేశ్వరరావు ఆదేశించారు. ప్రకాశం జిల్లాలో మొత్తం ఇంటి పన్ను 45 కోట్లు ఉండగా, ఈపాటికి 25 కోట్లు వసూలు చేశామని, మార్చి నెలాఖరులోపు మిగతా మొత్తం వసూలు చేస్తామని ఆయన చెప్పారు. హరిత రాయబారులు తమకు కేటాయించిన ప్రతి ఇంటిని ప్రతిరోజు తప్పనిసరిగా సందర్శించాలని, తడి చెత్త – పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కోరారు. 8 గంటల పాటు పనిచేయాలని, గ్రామాల్లో పరిశుభ్రత తీసుకురావాలని అన్నారు. వీధులలో రోడ్ల పక్కల గాని ఎక్కడ గార్బేజి పిట్స్ ఉండకూ డదని బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్లు తగలబెట్ట కుండా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామం వెల్పుల ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీ లించారు. వర్మీ ప్రాసెసింగ్ పరిశీలించి తయార య్యింది నాణ్యమైన వర్మి కంపోస్ట్‌ను రైతులకు విక్రయించి పంచాయతీకి ఆదాయం సమకూరేలా చూడాలని వెంకటేశ్వరరావు తెలియజేశారు. మార్చి నెల ఒకటో తేదీ నుండి గ్రామాల్లో స్వచ్ఛతను తిరుగుతుందని ప్రజలు పొడి చెత్తను విక్రయించి ఇంటికి కావలసిన నిత్యవసర వస్తువులను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో కే.సుమంత్, పిడిఓ అనిల్ కుమార్, గ్రామ నాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భ్రమరాంబ చిన్న మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ



రేపల్లె మేజర్ న్యూస్:ఇసుకపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు దేవాలయ అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సి ఏ ఎఫ్ నిధుల నుండి మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 40 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ గురువారం భూమిపూజ చేశారు. ఈ పూజా కార్యక్రమములను అనువంశిక అర్చక స్వాములైన కొమ్మూరు కృష్ణ ప్రసాద్ పవన్ కుమార్ శర్మ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి దివి వెంకట అప్పలాచార్యులు,ఇసుకపల్లి పాలకేంద్రం ప్రెసిడెంట్ స్వతంత్ర తేజ కుమార్, నల్లూరి వెంకటేశ్వరరావు, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపా ధ్యక్షులు గుర్రం మురహరిరావు, కొమ్మూరు వెంకటేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, కేసాని రామకృష్ణ, సిటీ కేబుల్ ఎండి మాగంటి సాంబశివరావు, ఇసుకపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సియంకి కృతజ్ఞతలు తెలిపిన ఇమ్మడి కాశీనాథ్



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ఏర్పడిన తరువాత మొదటి సారిగా మార్కాపురంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సభ వద్ద జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ కలిశారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురంను జిల్లాగా చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి అధికారి క్వాలిటీతో క్లారిటీగా పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి** చేయాలి. పాఠశాలలో మరుగుదొడ్లు (యాదవపాలెం) ఎందుకు లేదు, స్వచ్ఛభారత్ కింద మంజూరు చేయాలని గ్రామీణ నీటి సరాఫరా శాఖ ఏఈని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ర్యాంపు, మరుగుదొడ్లు ఉండాలన్నారు. మండలంలో కమ్యూనిటీ భవనాలు 45 చేయాల్సి ఉంది 10 పూర్తి చేశారని మిగిలినవి కూడా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏ ఈల ను ఆదేశించారు.మీ కు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలన్నారు.ఉపాధి కూలీలకు వందరోజులు పనిదినాలు కల్పించాలని ఏపిఓను ఆదేశించారు. నెల తర్వాత నిజాంపట్నం మండలం అన్ని విభాగాలలో టాప్ 3లో ఉండాలని అందుకు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీతత్వంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ డిడి శ్రీనివాస్ నాయక్, నిజాం పట్నం మండలం తహసిల్దార్ యం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ నాగలక్ష్మి, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు,పంచాయతీ సెక్రటిరీలు పాల్గొన్నారు.

## కార్యకర్తలే అధినేత టిడిపి సిద్ధాంతం

**మొదటి పేజీ తరువాయి** సిద్ధాంతమని ఆమె పేర్కొన్నారు. జెండా మోసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కార్యకర్తలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సముచిత స్థానం కల్పిస్తున్నారని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి క్లస్టర్ ఇంచార్జీలు నానబాల అంకయ్య రూపినేని రామారావు, నారపు శెట్టి మధు, దొనకొండ క్లస్టర్ ఇంచార్జీలు వెంకటేశ్వర్లు సుబ్బయ్య కురిచేడు క్లస్టర్ ఇంచార్జి వెంకటేశ్వర్లు తాళ్లూరు క్లస్టర్ ఇంచార్జి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు అనంతరం దర్శి నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జీలను ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి స్వయంగా కనకదుర్గమ్మ అమ్మవారి గుడికి తీసుకెళ్లి దర్శనం చేయించారు. పార్టీ సిద్ధాంతాలను అవలంభించాల్సిన విషయాలను వారికి వివరించారు.

## జిల్లాలో ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయండి: వీరభద్రాచారి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పంచాయితీలలో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులుతో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం విడుదల మెమోను తక్షణమే అమలు చేసే విధంగా ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపీడీవో, కార్యదర్శులను ఆదేశించవల్సిందిగా జిల్లా పంచాయితీ అధికారిని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి కోరారు. ఒక నెలలో ముగుస్తున్న సర్పంచుల పదవీకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విడుదల అయిన గౌరవ వేతనం బకాయిలు కూడా సర్పంచుల అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వీరభద్రాచారి కోరారు. జిల్లా పంచాయితీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు బిల్లులు చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వీరభద్రాచారి తెలిపారు.

## డిఆర్వో ఓబులేసును కలిసిన వీఆర్వో అసోసియేషన్ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసును ఏపి డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వో అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వోల పదోన్నతులు, సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. డిఆర్వోను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బొంతు సుధాకర్, సభ్యులు ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యానికే నా మొదటి ప్రాధాన్యత: గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని, ప్రజారోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మార్చి 1వ తేదీ ఆదివారం దర్శి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత మెగా మెడికల్ క్యాంపును



ఏర్పాటు చేస్తున్నట్లు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. దర్శి ప్రజల ఆరోగ్యం బాధ్యత ఒక డాక్టర్‌గా నేను తీసుకున్నానని ఏడాది క్రితం మెగా మెడికల్ క్యాంపుని ఏర్పాటు చేశామని అందులో దాదాపు 5,000 మంది ప్రజానీకం వివిధ వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు అందుకున్నారని ఆ సందర్భంగా ప్రజానీకం ఆరోగ్యం పట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు. అందుకే తిరిగి మరోసారి మార్చి 1వ తేదీ పెద్ద ఎత్తున మరో ఉచిత మెగా మెడికల్ క్యాంపును అన్ని విభాగాల డాక్టర్లతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు .ఈ అవకాశాన్ని దర్శి నియోజకవర్గంలోని ప్రజానీకం రాజకీయ, కుల, మతాలకతీతంగా పాల్గొని ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసన సభ్యులు డా.ఉగ్ర కృషితో వెలిగండ్ల మండలం పరిధిలో మంజూరైన రూ.750000లను 13మంది లబ్ధిదారులకి మండల పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డా.ఉగ్ర ఆదేశాల మేరకు జిల్లా డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కారేంపూడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు రైతు అధ్యక్షులు కీసరి రమణ రెడ్డి, పిఎసియస్ డైరెక్టర్ సలోమాన్ రాజు, యూనిట్ ఇంచార్జి వెన్నా రమణా రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సానా జయపాల్ రెడ్డి, టిడిపి నాయకులు, చిట్టి నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి రామిరెడ్డి, రావి గురుస్వామి, ముక్కు కోటిరెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుంటక నాగార్జున రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మతాలకు అతీతమైన త్రైత సిద్ధాంతం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి – ఇందూ జ్ఞాన వేదిక నరసరావుపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రం తాళ్లూరు, కొత్తపాలెం గ్రామాల్లో ఇంటింటా సర్వమతముల త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక– నరసరావుపేట కమిటీ అధ్యక్షుడు, సభ్యులు ఘడియం పెద్దరెడ్డి ఎలిశెట్టి రమేష్, హరిదాసు నగేష్, ఎలిశెట్టి రామాంజనేయులు, తవిటి అమరలింగయ్య, కుంచాల చిన్న వెంకయ్య, ఒంటెపులి మస్తాన్, అడపాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ హుండీ ఆదాయం 4.18 లక్షలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగర కొండ పైనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన లెక్కింపు మధ్యా హ్నం ఒంటి గంట వరకు జరిగింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. గత ఏడాది సెప్టెంబర్ 20 తేదీ నుండి గురువారం వరకు 159 రోజు లకు గాను 4,18,960/ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మద్దినేని శ్రీనివాసరావు, చైర్మన్ గుంజి శ్రీనివాసరావు తెలిపారు.

## ఆఘమేగాలపై పశువుల తొట్లు నిర్మాణం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025–26 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామ సభలో ఆమోదించారు. పాడి రైతులకు మేలు కలిగేలా, పశువుల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని పలు గ్రామాల్లో నీటి తొట్టెలు తర్లుపాడు మండలానికి దగదగ్గర 32 ఆమోదం లభించాయి. ప్రతిగ్రామంలో అవసరం మేరకు ఒకటి, రెండు తొట్టెల చొప్పున మూగజీవాలు మేతకు వెళ్లే ప్రాంతాలు, పొలాలు, శివారు ప్రాంతాల్లో నిర్మించారు. అయితే వచ్చిందే తడువుగా గుత్తేదారులు అంచనాలకు మించి నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా ఒక పశువుల నీటితొట్టి రూ.32వేలు సుమారుగా తీరా ప్రారంభించే సమయానికి ఎస్టిమేషన్ కాస్ట్ 38,000 ఖర్చువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా బిల్లు చేసేసమయానికి జీఎస్టీ అని 29,000 రూపాయల వరకు మాత్రమే బిల్లు జరుగుతుందని అయినా తాము బాధపడలేదని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆఘమేఘాలపై తొట్టెతే నిర్మించారు. గుత్తేదారులు జేబులు నింపుకుంటున్నారన్న మంగళవారం వచ్చిన వార్త కథనంపై గుత్తేదారుడు ప్రశ్నించారు. నష్టపోయి డబ్బులు మొత్తం, వడ్డీ తిరిగి ఎవరిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## వాతావరణం అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు: శాస్త్రవేత్త




ఇంకొల్లు, మేజర్‌న్యూస్:ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త అయిన డాక్టర్ రమేష్ అన్నారు. ఇంకొల్లు రోటరీ గంగ భవనంలో నాబార్డ్ సహకా రంతో బాపట్ల సెర్చ్ సంస్థ మరియుఇంకొల్లు సంరక్షణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వాతావరణంలో వస్తున్న మార్పులపై, పాడిరంగంలో తీసుకోవలసిన సమర్థవంతమైన పద్ధతులు జాగ్రత్తల పై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి జిల్లా నాబార్డ్ డి.డి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు అనుకూలంగా వ్యవసాయం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## సెల్యూట్ తహసీల్దారు శ్రావణ్‌చౌదరి

దర్శి, మేజర్‌న్యూస్: ఆయనొక మండల మేజిస్ట్రేట్ అయినా చింతయేనా గర్వం లేదు. తన జిల్లా కాదు తన మండలం కాదు తన గ్రామం కాదు అయినా మానవత్వంతో చిన్నారి ప్రాణాన్ని కాపాడేందుకు జోలే పట్టి విరాళాలు సేకరించాడు. ఆయనెవరో కాదు దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ చౌదరి. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేష్ కుమార్ పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. ఆ చిన్నారి ఎస్.యం.ఎ అనే ప్రాణాంతకమైన వ్యాధితో పోరాడుతుంది. ఆ పాపను కాపాడాలంటే 16 కోట్ల రూపాయలు విలువైన ఇంజక్షన్ చేయాలని డాక్టర్ లు పాప తల్లిదండ్రులు కు సూచించారు. రెక్కాడితే గానే డొక్కాడని ఆ కుటుంబం ఏం చేయాలో పాలు పోను



పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజల ఆ కుటుంబానికి అండగా నిలిచారు. దర్శి తహసీల్దారు శ్రావణ చౌదరి చిన్నారి పునర్వికా ప్రాణాలు కాపాడేందుకు జోలబెట్టి దర్శి వీధిలలో తిరిగి విరాళాలు సేకరించారు.

## వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధికి కృషి: ఎంఈవో

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ఇంకొల్లు మండల విద్యాశాఖాధికారి ఏ.శ్రీనివాసరావు కొనియాడారు. ఇంకొల్లు డి.ఎన్.టి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయన వార్షిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఏవిధంగా వినియోగించుకుంటున్నారో స్వయంగా పరిశీలించారు. అందరు విద్యార్థులు యూనిఫాం, ఐ.డి కార్డులు, టై, షూ ధరించి రావటంతో అభినందనలు తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను స్వయంగా పరిశీలించారు. హాజరు శాతాన్ని



పెంచినందుకు ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు జి.శ్రీనివా సరావులను విద్యాశాఖాధికారి అభినందించారు. ఆయన వెంట పరిశీలకులుగా భవనం కేశవరెడ్డి, కట్టా సురేష్, సి.ఆర్.పిలు హరీష్, మాణిక్యం, విజయ, వినయ్, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ మేరిజోత్స, మహిళా పోలీస్ టి.లక్ష్మి ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య

నగరం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య అందుతుందని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె. కోటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పూడివాడ శివారు కాసానివారి పాలెంలో ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవంలో ప్రధానోపాధ్యాయులు వై. జ్యోత్స్న అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈ పాఠశాలలో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులున్నందునే, ప్రతి పోటీ పరీక్షలో విద్యార్థులు బహుమతులు పొందేందుకు ఇదే నిదర్శనమన్నారు. అనంతరం చదువులో ప్రతిభ కనబర్చిన వారికి నగదు, ప్రోత్సాహక బహుమతులందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఊడ మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు తార, అంగన్‌వాడీ కార్యకర్త రత్నకుమారి, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయునికి వెండి కిరీటం బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగర్ కొండ ప్రసన్నాంజనేయ స్వామికి పల్నాడు జిల్లా ఈటి గ్రామంకు చెందిన కుంచెపు పెద్ద శ్రీనివాసరావు అనంత కుమారి దంపతులు రూ.5,57,600 విలువచేసే 1 కేజీ 680 గ్రాముల వెండి కిరీటాన్ని దేవస్థానం కమిషనర్ మాదమంచి తిమ్మనాయుడు పాలక మండల అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు లకు అందించారు. ఈ సందర్భంగా వచ్చిన వారు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతలను శేష వస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.



## ఎస్టీ కాలనీలో తనిఖీ చేసిన ఎస్ఐ రత్నకుమారి

యద్దనపూడి, మేజర్ న్యూస్: యద్దనపూడి మండలం అనంతవరం గ్రామం ఎస్టీ కాలనీలో ఎస్.ఐ రత్నకుమారి, స్టేషన్ సిబ్బంది కలసి ఎస్టీ కాలనీలో తనిఖీలు చేపట్టారు. 7 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలు గురించి ప్రజలకు వివరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రత్నకుమారి తెలిపారు.

## రామయ్య మృతి టిడిపికి తీరనిలోటు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పుట్టబజారు నందు నివాసముంటున్న. టిడిపి సీనియర్ నాయకులు కమతం రామయ్య మృతి టిడిపికి తీరని లోటని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు.



మృతదేహానికి టిడిపి నాయకులు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు దర్శి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, మాజీ టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, మాజీ వార్డు నెంబర్ ఊరుబిండి మధు, మాజీ వార్డు నెంబర్ జూపల్లి కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. రామయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# అండర్ పాస్ నిర్మాణ పనులు వేగవంతం

## సిద్ధంగా ఉంచిన ఉన్న సిమెంటు బ్లాక్‌లు
## పట్టాల కింద మొదలైన తవ్వకాల పనులు
## తీరనున్న అగ్రహారం రైల్వేగేటు కష్టాలు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: అగ్రహారం రైల్వే గేటు వద్ద జరుగుతున్న అండర్ పాస్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రైల్వే ఇంజినీర్ల పర్యవేక్షణలో ప్రతిరోజు నిరంతరంగా పనులు కొనసాగుతున్నాయి. జూన్ నాటికి పనులు పూర్తి చేసేలా అధికారులు అన్నీ చర్యలు ప్రారంభించారు. గేటు కింద తవ్విన తరువాత అమర్చాల్సిన సిమెంటు బ్లాక్‌లను బయట తయారు చేయించి పనులు జరుగుతున్న ప్రాంతానికి తీసుకు వచ్చారు. మొత్తం 5 ట్రాక్‌లు ఉండగా అందులో తూర్పువైన మూడింటిని కట్ చేసి తవ్వకాలు చేస్తున్నారు. మిగిలిన రెండు ట్రాక్‌ల ద్వారా ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. తవ్వకాలు చేపట్టిన స్థానంలో సిమెంటు బ్లాక్‌లను అమర్చనున్నారు. అందుకోసం భారీ క్రెన్‌లను సిద్దంగా ఉంచారు. పనులు వేగంగా జరుగుతుండటంతో ఆప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రూ.21 కోట్లతో పనులు

అగ్రహారం రైల్వేటు స్థానంలో అండర్ పాస్ ఏర్పాటుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.21కోట్లు నిధులు కేటాయించింది. ఈనిధులతో పనులు జరుగుతున్నాయి. పట్టాలకు అనుసంధానంగా ఉన్న మురుగుకాల్వల నిర్మాణ పనులు కార్పొరేషన్ అధికారులు చేపట్టారు. పాత డ్రెయిన్‌ల స్థానంలో కొత్త డ్రెయిన్‌లు కట్టారు. ఇందుకోసం కార్పొరేషన్ నిధులు రూ.40లక్షలు ఖర్చు చేశారు. గేటుకు ఇరువైపులా సర్వీసురోడ్డు, వీధి దీపాల పనులు కూడా కార్పొరేషన్ ద్వారా చేపట్టనున్నారు.





### ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం

అగ్రహారం రైల్వేగేటు వల్ల గేటుకు అటువైపున ఉన్న కాలనీల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. రైలు వచ్చే ప్రతిసారి గేటు వేయడంతో గంటల కొద్ది అక్కడ ప్రజలు వాహనాలు ఆపేసి గంటల కొద్ది నీరిక్షించాల్సిన పరిస్థితి. అత్యవసర పనులు ఉన్న వారికి ఈతిప్పలు తప్పవు. దీంతో గేటుకు అటువైపున ఉన్న కాలనీల ప్రజలకు ఆటోలు కూడా సక్రమంగా అందుబాటులోకి రానిపరిస్థితి నెలకొని ఉంది. ఈసమస్య పరిష్కారానికి రైల్వేగేటు స్థానంలో అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆప్రాంత ప్రజలు ఎప్పటి నుంచో ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఎట్టకేలకు స్థానిక ఎంపీ మాగుంట శ్రీనివాసలరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు స్పందించి అక్కడ అండర్‌పాస్ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభానికి చర్యలు తీసుకున్నారు.

### ప్రజాప్రతినిధుల చొరవపై ప్రజల్లో హర్షం

అండర్ పాస్ నిర్మాణానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తీసుకున్న చొరవ పట్ల బాలాజీనగర్, అరవకాలనీ, దత్తాత్రేయకాలనీ, అగ్రహారం గ్రామం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా ఈపనుల పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. మొత్తంగా అగ్రహారం గేటు స్థానంలో అండర్ పాస్ నిర్మించాలన్న ప్రజల కోరికను ఎంపీ, ఎమ్మెల్యేలు తీర్చనున్నారు. త్వరలోనే అండర్‌పాస్‌ను ప్రజలకు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సాదక్‌లు ఉద్యమించాలి

## సభ్యత్వ నమోదులో ప్రకాశం జిల్లాను టాప్‌లో నిలపాలి
## జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నో కష్టాలకు ఓర్చి, ఆంధ్రప్రదేశ్లో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిన జనసేన పార్టీ సభ్యత్వం ఉద్యమిలో ప్రతి ఒక్క అభిమానిని చర్చే విధంగా ప్రకాశం జిల్లాలో సాధకులు విజృంభించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపునిచ్చారు. రానున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం నాటికి రాష్ట్రంలోనే ప్రథమ స్థాయిలో సభ్యత్వాలను నమోదుచేసి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు బహుమతిగా ఇవ్వాలని ఆయన జనసైనికులకు వీర మహిళలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నంతకాలం అనేక రకాల ఇబ్బందులతో వైసిపి అరాచకాలతో ఇబ్బంది పడ్డ జనసైనికులు ఎవరి అండదండ లేకున్నా జనసేన పార్టీ జెండాను భుజాలపై వేసుకొని అసెంబ్లీ ఎన్నికలలో 100 శాతం విజయాలకు కృషి చేశారని అదే స్ఫూర్తితో జనసైనికులు ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విజృంభించాలని ఆయన కోరారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు బహుమతి ఇచ్చే సమయం ఇదేనని మార్చి 11 వరకు జరుగుతున్న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషిచేసి పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. మొదలైన మొదటి రోజే ప్రకాశం జిల్లాలో పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు కావడం పట్ల రియాజ్ జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను అభినందించారు. ఇదే స్ఫూర్తి చివరి వరకు కొనసాగాలని జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 14న రాష్ట్రవ్యాప్తంగా ప్రకాశం జిల్లా పేరు మార్మోగాలని ఆయన కోరారు. ప్రతి జనసైనికుడు పార్టీకి రుణం తీర్చుకునే సరైన అవకాశం ఇదని ఈ విషయాన్ని జనసైనికులు వీర మహిళలు గుర్తించాలని ఆయన కోరారు. మొదటి రోజే పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసిన అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలకు విద్యార్థులకు మండల బాధ్యులకు వీర మహిళలకు రియాజ్ అభినందనలు తెలిపారు.

# పశ్చిమ ప్రకాశానికి కొత్త ఊపిరి హార్టికల్చర్ హబ్

**మొదటి పేజీ తరువాయి** పోషిస్తుంది. మినుము, పెసర,పత్తి,పొగాకు,మిర్చి, మామిడి, నిమ్మ, బత్తాయి వంటి తోటలు విస్తృతంగా ఉన్నాయి. కనిగిరి ప్రాంతం నిమ్మ సాగుకు అత్యంత అనువైనదిగా పేరుగాంచింది. ముఖ్యంగా నాణ్యమైన యాసిడ్ లైమ్ రకం ఇక్కడ ఎక్కువగా పండుతుంది. ఒక అంచనా ప్రకారం, ఒక్క కనిగిరి నియోజకవర్గ పరిధిలోనే సుమారు 4,000 ఎకరాలకు పైగా నిమ్మ తోటలు సాగులో ఉన్నాయి. కనిగిరితో పాటు హనుమంతునిపాడు, వెలిగండ్ల, పి.సి. పల్లి మండలాలు కలిపి సుమారు 2,000 హెక్టార్ల (సుమారు 5,000 ఎకరాలు) విస్తీర్ణంలో నిమ్మ సాగవుతోంది. ఇక్కడ పండే నిమ్మకాయలు నాణ్యతలో మేలైనవి కావడంతో కనిగిరి మార్కెట్ నుండి ప్రతిరోజూ సుమారు 5 లారీలకు పైగా నిమ్మకాయలు ఇతర రాష్ట్రాలకు (ముఖ్యంగా ఉత్తర భారతదేశం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు) ఎగుమతి అవుతుంటాయి. కనిగిరి ప్రాంతంలో నిమ్మ సాగు చేసే రైతుల కోసం ప్రభుత్వం హార్టీకల్చర్ శాఖ ద్వారా డ్రిప్ ఇరిగేషన్, మొక్కల కొనుగోలుపై సబ్సిడీలను అందిస్తోంది.

### యర్రగొండపాలెం ప్రాంతలో...

యర్రగొండపాలెం ప్రాంతం ప్రస్తుతం ఉద్యాన పంటలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఇక్కడ బొప్పాయి, అరటి సాగు ఎక్కువగా ఉంది. యర్రగొండపాలెం పరిసర ప్రాంతాలైన పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో బొప్పాయి సాగు గణనీయంగా పెరిగింది. ఇక్కడ ప్రధానంగా రెడ్ లేడీ (786) వంటి హైబ్రిడ్ రకాలను సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తుండటంతో రైతులు దీనిపై ఆసక్తి చూపుతున్నారు. యర్రగొండపాలెం నుండి బొప్పాయి ప్రధానంగా హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాలకు మరియు నాగపూర్, సూరత్ మార్కెట్లకు ఎగుమతి అవుతుంది. స్థానిక వ్యాపారులు నేరుగా పొలాల వద్దకే వచ్చి పంటను కొనుగోలు చేస్తుంటారు. ఈ ప్రాంతంలో నీటి వసతి ఉన్న చోట అరటి సాగు కూడా విస్తృతంగా జరుగుతోంది. ఇక్కడ ఎక్కువగా జి-9, చక్రకేళి రకాలను పండిస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని ఉపయోగించడం వల్ల ఇక్కడ



నాణ్యమైన గెలలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి కూడా ఎక్కువగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాలకు (ఢిల్లీ, లక్నో) రవాణా చేయబడతాయి. బొప్పాయి, అరటితో పాటు ఈ ప్రాంతంలో మరికొన్ని ముఖ్యమైన పంటలైన వాణిజ్య పంటగా మిర్చి సాగు ఇక్కడ చాలా ఎక్కువ. పత్తి వర్షాధార పంటగా పత్తిని రైతులు ఎక్కువగా నమ్ముకుంటారు. కనిగిరి లాగే యర్రగొండపాలెం పరిసరాల్లో కూడా నిమ్మ తోటలు విస్తరిస్తున్నాయి.

### మార్కాపురం ప్రాంతంలో...

మార్కాపురం ప్రాంతంలో మిరప అతిముఖ్యమైన వాణిజ్య పంట. సుమారు 34,000 హెక్టార్లలో (జిల్లావ్యాప్తంగా) సాగవుతోంది. బత్తాయి, నిమ్మ ఒకప్పుడు ఈ ప్రాంతం బత్తాయి సాగుకు ప్రసిద్ధి. ప్రస్తుతం సుమారు 3,000 హెక్టార్లలో బత్తాయి తోటలు ఉన్నాయి గిద్దలూరు, మార్కాపురం పరిసరాల్లో టమోటా సాగు అధికం. ఇక్కడ ప్యాకేజింగ్ మరియు ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా అవకాశం ఉంది. పప్పుధాన్యాల్లో ముఖ్యంగా కంది, శనగ ఈ ప్రాంతంలో విస్తృతంగా పండుతాయి. మార్కాపురం డివిజన్ పరిధిలోని అనేక మండలాల్లో నాణ్యమైన పొగాకు సాగవుతుంది. వర్షాధారంగా పత్తి సాగు కూడా గణనీయంగా ఉంటుంది. తక్కువ నీటితో పండే సజ్జలు,జొన్నలు ఈ చిరుధాన్యాలను రైతులు ఆహార అవసరాల కోసం పండిస్తారు. మార్కాపురం క్లస్టర్ పరిధిలో ఉద్యాన పంటల



విస్తీర్ణాన్ని మరో 1,650 ఎకరాలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత సాగు చిత్రం పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది

### గిద్దలూరు ప్రాంతంలో...

గిద్దలూరు ప్రాంతం నల్లమల అడవుల అంచున ఉండి, మంచి భూగర్భ జల మట్టం కలిగి ఉండటంతో ఇక్కడ ఉద్యానవన పంటల సాగు చాలా జోరుగా ఉంటుంది. మార్కాపురం జిల్లాలోనే గిద్దలూరు టమోటా సాగుకు ప్రసిద్ధి. ఇక్కడ పండే నాణ్యమైన టమోటాలు హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు వంటి నగరాలకు ఎగుమతి అవుతాయి. మార్కెట్ ఒడిదుడుకులు ఉన్నా, రైతులు ఇక్కడ పెద్ద ఎత్తున టమోటా సాగు చేస్తారు. వాణిజ్య పంటగా మిర్చి ఇక్కడ గణనీయంగా సాగవుతుంది. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం ఉన్న రైతులు మిర్చి సాగుకే మొగ్గు చూపుతారు. గిద్దలూరు పరిసర మండలాల్లో బత్తాయి తోటలు వేల ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. నాణ్యత బాగుండటంతో ఇవి ఉత్తర భారతదేశానికి ఎగుమతి అవుతాయి. శనగ మరియు కంది సాగు వర్షాధారంగా ఎక్కువగా జరుగుతుంది. గత కొన్ని ఏళ్లుగా గిద్దలూరు ప్రాంతంలో మొక్కజొన్న సాగు కూడా గణనీయంగా పెరిగింది. గిద్దలూరులో పండే పంటల ప్రాసెసింగ్ కోసం ప్రభుత్వం మెగా ఫుడ్ పార్క్ లేదా హార్టీకల్చర్ క్లస్టర్ ఏర్పాటుపై దృష్టి పెట్టింది, తద్వారా టమోటా వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం ఉంటుంది.

### హార్టీకల్చర్ హబ్‌గా మారితే..

ఉమ్మడ ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశాన్ని (మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం) హార్టీకల్చర్ హబ్ (ఉద్యానవన కేంద్రం) గా మార్చడం వల్ల ఈ ప్రాంత ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. కోల్డ్ స్టోరేజ్, వేర్‌హౌసింగ్, టమోటా, బొప్పాయి, నిమ్మ వంటి పంటలు త్వరగా పాడైపోతాయి. హబ్ ఏర్పాటుతో అత్యాధునిక శీతల గిడ్డంగులు అందుబాటులోకి వస్తాయి, దీనివల్ల రైతులు పంటను నిల్వ చేసుకుని మంచి ధర ఉన్నప్పుడు అమ్ముకోవచ్చు. గిద్దలూరు టమోటాల నుండి 'కెచప్', మార్కాపురం మిర్చి నుండి 'పౌడర్', నిమ్మ నుండి 'జ్యూస్' తయారు చేసే పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు అవుతాయి. దళారీల బెడద నుంచి పంటను నేరుగా ప్రాసెసింగ్ యూనిట్లకు లేదా ఎగుమతిదారులకు అమ్ముకునే మార్కెట్ యార్డ్ సౌకర్యాలు మెరుగుపడతాయి. సంప్రదాయ పంటలైన పత్తి, పొగాకు కంటే ఉద్యాన పంటల ద్వారా ఎకరానికి 2 నుండి 3 రెట్లు అదనపు ఆదాయం లభిస్తుంది. ప్యాకేజింగ్, గ్రేడింగ్, ప్రాసెసింగ్ యూనిట్లలో వేల సంఖ్యలో స్థానిక యువతకు మరియు మహిళలకు ఉపాధి లభిస్తుంది. దీనివల్ల వలసలు తగ్గుతాయి. ఉద్యానవన సాగులో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. హబ్ కింద రైతులకు బిందు సేద్యం పరికరాలపై భారీగా రాయితీలు అందుతాయి. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు సాధ్యమవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేసి, వైరస్ లేని నాణ్యమైన బొప్పాయి, నిమ్మ మొక్కలను తక్కువ ధరకే రైతులకు అందిస్తారు. మార్కాపురం ప్రాంతానికి వరప్రదాయని అయిన వెలిగొండ ప్రాజెక్టు నీరు అందుబాటులోకి వస్తే, ఈ హబ్ ద్వారా పశ్చిమ ప్రకాశం జిల్లా మొత్తం రాష్ట్రానికే 'పండ్ల తోటల గిన్నె'గా మారుతుంది. ఈ హబ్ వల్ల మార్కాపురం కేవలం వ్యవసాయ ప్రాంతంగానే కాకుండా ఒక పారిశ్రామిక కేంద్రంగా కూడా ఎదిగే అవకాశం ఉంది.

# బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ షోకేస్





బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈ ఈఈ) విభాగం, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (శ్రీశ్రీజ) సహకారంతో ఇన్నోవేషన్ షోకేస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. ఈ కార్యక్రమం ఈఈఈ పవర్ ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లో జరిగింది. ఈ ఇన్నోవేషన్ షోకేస్‌లో డెమో డే, ప్రదర్శన (ఎగ్జిబిషన్), పోస్టర్ ప్రజెంటేషన్‌ల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలు, వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. పునరుత్పాదక శక్తి వ్యవస్థలు, ఆటోమేషన్, స్మార్ట్ టెక్నాలజీలు, ఐఓటీ ఆధారిత పరిష్కారాలు, సస్టైనబుల్ ఇంజినీరింగ్ వంటి విభిన్న రంగాలకు చెందిన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. అధ్యాపకులు, నిపుణులు ప్రాజెక్టులను వినూత్నత, సాంకేతిక సాధ్యత, సామాజిక ప్రయోజనం, ప్రజెంటేషన్ నైపుణ్యాల ఆధారంగా మూల్యాంకనం చేశారు. ఈ కార్యక్రమానికి ఈఈఈ విభాగాధిపతి డా. ఎన్. రామాదేవి కన్వీనర్‌గా వ్యవహరించారు. సమన్వయకర్తలుగా డా. ఎం. ఎస్. దినేష్, డా. బి. విజయ కృష్ణ, (అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఈఈఈ విభాగం) సేవలందించారు. ఇన్నోవేషన్ షోకేస్ 2026 కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకుల నుంచి మంచి స్పందన పొందింది. ఈ కార్యక్రమం యువ ఆవిష్కర్తలకు తమ సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత, వ్యాపార దృక్పథాన్ని ప్రదర్శించేందుకు మంచి వేదికగా నిలిచింది. సదస్సు ముగింపు కార్యక్రమంలో విద్యార్థుల మధ్య నిర్వహించిన ఇన్నోవేషన్ ఐడియా ప్రెజెంటేషన్ పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బృందాలకు బహుమతులు ప్రదానం చేయబడింది. కార్యక్రమ కన్వీనర్ ఆధ్వర్యంలో విజేతలకు మొదటి, రెండవ బహుమతులు అందజేయబడ్డాయి. వ్యవహరించారు. విద్యార్థులు ఏఐ డిజిటల్ సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించాలని సూచించారు.



## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం కార్టెన్ అండ్ సెర్చ్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పి ఉమామహేశ్వర్ ఉత్తర్వులు మేరకు పిట్టలవానిపాలెం మండలం, చందోలు గ్రామంలోని ఎస్టీ యానాది కాలనీ నందు గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించి సరియైన ఆధారాలు లేని 03 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని చందోలు ఎస్సై మర్రి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాదారులు సరియైన ధృవీకరణ పత్రాలకు కలిగి ఉండాలన్నారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరస్థులకు ఆశ్రయం కల్పించడం కూడా నేరమే అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కర్టెన్ సెర్చ్ లోసిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కాలేజి ఆస్తి పన్ను బకాయిలపై చర్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని వెస్ట్ బాపట్ల గ్రామపంచాయతీ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ (బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ) గ్రామపంచాయతీకి చెల్లించవలసిన ఆస్తి పన్ను బకాయిలు రూ. 3.25 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ అంశంపై సంస్థ హైకోర్టును ఆశ్రయించినందున కేసు ప్రస్తుతం న్యాయపరమైన విచారణలో ఉంది. ఇటీవల పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్షలో ఈ అంశం . అధిక మొత్తంలో పెండింగ్ ఉన్న జాబితాలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఉండటంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వెస్ట్ బాపట్ల గ్రామపంచాయతీ ఆఫీసులో కోర్టు కేస్ ఫైల్ ను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం హైకోర్టులో సమర్పించవలసిన కౌంటర్ అఫిడవిట్‌పై మార్గదర్శకాలు ఇవ్వబడినవి. సంబంధిత రికార్డులు, అసెస్‌మెంట్ వివరాలు డిమాండ్ నోటీసులు సిద్ధం చేసి ప్రభుత్వ న్యాయవాదితో సమన్వయం కొనసాగుతోంది. ప్రస్తుతం కేసు విచారణను మార్చి10కి వాయిదా పడింది. గ్రామపంచాయతీ అభివృద్ధికి అవసరమైన ఆదాయాన్ని పరిరక్షించుటకు చట్టపరమైన అన్ని చర్యలు చేపట్టబడుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకర్ పాల్గొనగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాబురావు డిప్యూటీ ఎంపీడీవో జి రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ రవి కృష్ణ ఈ విచారణకు హాజరయ్యారు.



## సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో జరిగే ప్రభుత్వ సర్వేలు సకాలంలో పూర్తి అయ్యేందుకు గ్రామాల వి ఆర్ ఓ లు,పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో వి ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, ఆర్ ఐ మాధవ్ కిరణ్,సూపర్టెండెంట్ రజని తదితరులు పాల్గొన్నారు



## జనసేన సభ్యత్వ నమోదు

బాపట్ల, మేజర్‌న్యూస్: జనసేన నియోజకవర్గం ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమం బాపట్ల పట్టణం, చీలు రోడ్డు సెంటర్లోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నందు & కొత్త బస్టాండ్ వద్ద & పిట్లవాని పాలెం మండలం చందోలు & కర్లపాలెం మండలం లోను బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గంలోని సాదక్ (క్రియాశీలక వాలం టీర్లు), ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు బాపట్ల నియోజకవర్గ మండల అధ్యక్షులు జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రైతులకు మునగపై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: మునగ ఆధారిత విలువ ఉత్పత్తుల ద్వారా అనేక వ్యాపార అవకాశాలున్నాయని, వాటిని వినియోగించుకుంటే అవి ఆర్థిక పురోగతికి తోడ్పడుతాయని బాపట్ల వ్యవసాయ కళాశాల ఉద్యానవన విభాగ ప్రొఫెసర్, విభాగాధిపతి డా .వి.శ్రీలత అన్నారు. గురువారం భట్టిప్రోలు మండలంలోని పెద్దపులివర్రు గ్రామంలో ఎస్.సి.రైతులకు ప్రత్యేకంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులు మునగ సాగును చేయడం ద్వారా వ్యాపారవేత్తలుగా నిలదొక్కుకునేందుకు నేడు అనేక అవకాశాలున్నాయని, వారికి ఈ సాగుపై శిక్షణ ఇవ్వడానికి బాపట్ల వ్యవసాయ కళాశాల సిద్ధంగా ఉందన్నారు. మునగ సాగుకు అనువైన రకాలను, వాటి సాగులో మెళకువలను అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎన్. రత్నకుమారి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఉద్యానవన సాగు జిల్లా అధికారి కరీమ్ సూచించారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి. సబ్ ప్లాన్ లో భాగంగా నిర్వహించబడిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి కళ్యాణ్, గృహ సర్పంచి రమేష్, గ్రామ ఎస్.సి. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం తుమ్మలపల్లి జ్వాల గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరలి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యం గురించి అవగాహన, ప్రజలలో ఉన్న పత్యం, అపత్యం మెదలైన విషయాలు మీద అనుమానాలు నివృత్తి చేశారు. మధుమేహం, థైరాయిడ్ బీపీ జీవన శైలి వ్యాధులు వాటి వలన వచ్చే రుగ్మతలు వాటి నివారణ రాకుండా పాటించ వలసిన జాగ్రత్తలు రోజు వారి జీవన విధానం తేలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శాల కాంపౌండ్ రమేష్, ఆశాలు లక్ష్మీ తిరుపతమ్మ, భాగ్యలక్ష్మి,పి టి ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు



## విన్నకోట ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వ నమోదు

బాపట్ల, మేజర్‌న్యూస్:పట్టణంలోని పటేల్ నగర్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనుసంధానంగా ఈ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఇంటికి జనసేన సిద్ధాంతాలను తీసుకెళ్లడం మా లక్ష్యం. ఉద్యమి సభ్యత్వం అనేది కేవలం పార్టీ గుర్తు కాదు, అది ప్రతి కార్యకర్తకు ఒక రక్షణ కవచం. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టుపాటి శ్రీకృష్ణ, దయాసింగ్, ఏసోబు, కారుమూరి ఆంజనేయ, కొక్కిరాల రాజేంద్ర, పసుపులేటి మహేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిమ్మాయపాలెంలో కందుల కొనుగోలు కేంద్రం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం తిమ్మాయపాలెం లో నాఫెడ్ వారి ఆధ్వర్యంలో గుండ్లకమ్మ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా కందులు కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ కందులు ఒక క్వింటాల్ కు 8 వేల రూపాయలు మద్దతు ధర లభిస్తుంది అని తెలిపారు. తేమ శాతం 12 లోపు ఉండాలని సూచించారు. కార్యక్రమం లో ఆర్గనైజేషన్ చైర్మన్ పోలగంగుల శ్రీనివాసరావు, కాశయ్య, గుర్రం పేరయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సలగల వారి ఆదరణ కూటికలో అల్లం, జిట్టా, మందపాటి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని డిఎం పల్లె లో సలగల రాజా నాయనమ్మ సలగల రత్తమ్మ ఆదరణ కూడికలో పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చిన తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ, మద్దాల మూసలయ్య, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, తెలుగుదేశం సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, కర్లపాలెం మండల తెలు గుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కే బాజీ, సలగల సురేష్ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# రథయాత్ర మార్గంలో అడ్డంకులు లేకుండా సహకరించాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దివ్య రథోత్సవం ఊరేగింపు సందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఎటువంటి అడ్డంకులు లేకుండా గ్రామస్తులు సహకరించాలని భట్టిప్రోలు తహసిల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు.గురువారం పలు స్థాయిల అధికారులతో కలిసి రథయాత్ర మార్గాన్ని ఆయన పరిశీలించారు.రథం బయలుదేరు ప్రదేశం వద్ద నుండి అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్దకు వెళ్లి రహదారిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.విద్యుత్ వైర్లు అడ్డం లేకుండా రథోత్సవ సమయానికి ముందుగా తొలగించాలని,సైడ్ డ్రైన్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,రోడ్ల గుంతలు లేకుండా చూడాలని ఆయన సూచించారు.





అంతకుముందు మధ్యాహ్నం మండల రెవెన్యూ కార్యాలయంలో రథోత్సవం పై తహసిల్దార్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనగానే శాంత లక్ష్మి,ఆలయ ఈవో ఎం శ్రీనివాసరావు,భట్టిప్రోలు పంచాయతీ కార్యదర్శి బాదావత్ మాంజి నాయక్,ఈవోపీఆర్డి విజయ్ బాబు,భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది,జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కర్, ఆలయ ట్రస్టీలు కొడాలి శంకరరావు,కొడాలి పానకాలరావు,కొడాలి రామశాస్త్రి,కె ఎల్ కె రావు,మరియు కొతరపు పిచ్చియ శాస్త్రి,రామనాథం రామకృష్ణ,వంగర నాగేశ్వరరావు,పద్మశాలీయ సంఘస్తులు పాల్గొన్నారు.



## నాటుసారా స్వాధీనం

బాపట్ల, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టువర్టుపురం గ్రామంలో గురువారం ఎస్ఐ భాగ్యరాజు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేయగా, మన్యం లక్ష్మీ అనే వ్యక్తి అక్రమంగా నాటు సారాయి తయారు చేసి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి నిర్వహించారు. తనిఖీలలో నాలుగు లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు ప్రజలకు తెలియజేస్తూ, ఎవరైనా నాటు సారాయి, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు లేదా దొంగ వస్తువులు కలిగి ఉండటం, కొనుగోలు చేయటం లేదా విక్రయించడం చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు అనుమానిత వ్యక్తుల గురించి సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసికోవాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీస్ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్ ఐ మాధవ్ కిరణ్ లు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐసీడీస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ కర్లపాలెం మండలం సత్యవతిపేట,సమ్మెటవారిపాలెం అంగన్వాడీ కేంద్రాలలో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మార్చి 5 లోపు దరఖాస్తు చేసికోవాలన్నారు.



## శక్తి యాప్‌పై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్ : అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణ సహాయం పొందినందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని వేటపాలెం ఎస్సై పి జనార్దన్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలను అరికట్టడంలో శక్తి యాప్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. అందులోనే విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై హోంగాను కల్పిస్తూ, ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలుపాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలైన లింకులను క్లిక్ చేయవద్దు అని సూచించారు. ఏదైనా సమస్యలు తలెత్తితే 112,181,1091,1098, 1972 హెల్ప్ లైన్ నెంబర్లకు వెంటనే సమాచారం అందించాలి తెలిపారు. శక్తి బృందం చినగంజాం డి అడిక్షన్ సెంటర్ నిర్వాహు లతో గంజాయి వద్దు బ్రో అనే సందేశాత్మక స్క్రిప్ట్ ను ప్రదర్శించిన విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ నాగూర్ భాష, సిహెచ్ రంగనాయకులు, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.యస్.ఓ. ఫైనల్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




అద్దంకి, మేజర్‌న్యూస్: ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియార్డ్ ఫైనల్ లెవల్లో అద్దంకి శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. ఆ మేరకు అద్దంకి పట్టణంలోని బంగ్లా రోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కాట్రగడ్డ రవీంద్రబాబు, అపర్ణ శిరీష మాట్లాడుతూ ఒలంపియాడ్ 25 – 26 సంవత్సరంలో జరిగిన ఐ.ఎన్.టి.యస్.ఓ పరీక్షలలో అద్దంకి శ్రీ చైతన్య పాఠశాల 4 వ తరగతి చదువుతున్న విద్యార్థి కరి దేవాన్స్ సాయికి గ్రాండ్ ప్రైజ్ లభించిందన్నారు. 6వ తరగతి విద్యార్థి జయ్ సింగ్ కు మొదటి బహుమతి, 3వ తరగతి విద్యార్థి అలోక్ కుమార్ యాదవ్,. 8వ తరగతి విద్యార్థిని అంబటి ఇందుప్రియలకు రెండవ బహుమతి, 7వ తరగతి విద్యార్థి దాసరి అఖిలేష్ కు మూడవ బహుమతి, 8వ తరగతి విద్యార్థి నల్ల మల సంజిత్ కుమార్, 9 వ తరగతి విద్యార్థిని చదలవాడ పూజశ్రీకి నాల్గోవ బహుమతి, 10వ తరగతి విద్యార్థిని రాచకుల్ల లాస్యశ్రీ, 6వ తరగతి విద్యార్థి. అదుసుమల్లి నాగశ్రీ మోక్షజ్ఞ, 9 వ తరగతి విద్యార్థి ధర్మవ రపు చరణ్ లకు ఐదవ బహుమతి లభించింది. 72 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు, 12 మంది విద్యార్థులకు స్పెషల్ ప్రైజు, గోల్డ్ మెడల్స్, 149 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ లభం చాయని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు విద్యాసంస్థల ఏ.జీఎం అంజయ్య, ఆర్.ఐ అనిల్, వైస్ ప్రిన్సిపాల్ అంజుమ్, డీన్ కోటయ్య, సి. బ్యాచ్. ఇంచ్ ఛార్జ్ గిరి, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు అభినందించారు.



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: అపరి ష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జోన్ కన్వీనర్ పంద్రబోయిన వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఏపిటియఫ్ రేపల్లె జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ పంద్రబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఉదాసీన వైఖరిని నిరసనతో వ్యక్తం చేస్తున్నామని 11వ పిఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి పి.డి.సో షలిజం మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఈ ప్రభుత్వాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నుకుంటే ఇప్పటికీ ఆర్థిక బకాయిలు చెల్లించకపోవడం శోచనీయమని 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ను నియమించి 30శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కో కన్వీనర్ వై చెన్నకేశవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్ ల భారం తగ్గించాలని ఆన్లైన్ భారాన్ని పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నేతాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఒత్తిడితో ఉపాధ్యాయ సమస్యల పట్ల అలసత్వం వహించటం జరుగుతుందని ఈ ధోరణిని విడనాడాలని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థికబకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శన అనంతరం 50 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కి అందించారు. కార్యక్రమ ంలో ఏపిటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్షణ సైన్యం సమాధులు తోటను పరిరక్షించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: రక్షణ సైన్యం సమాధుల తోటలో రైల్వే శాఖ కు సంబంధించిన ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మించడానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని బాపట్ల రక్షణ సైన్యం జేఏసీ తెలిపారు.బాపట్ల రక్షణ సైన్యం డిసి మేజర్ వి ఏసు పాదం అధ్యక్షతన గురువారం ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. డిసి మేజర్ యేసు పాదం మాట్లాడుతూ రక్షణ సైన్యం సంస్థ కు చెందిన, టిసోర్ట్ స్కూల్ ప్రక్కన ఉన్నటువంటి సమాధుల తోటలో రైల్వే శాఖ ఆ ప్రదేశంలో రైల్వే ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కు అనుకూలంగా ఉందంటూ రక్షణ సైన్యం సంస్థకు నోటీసులు ఇచ్చారన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్య నాయకుల సూచనల మేరకు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు అర్జీని ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమాధుల తోటను తమకు కేటాయించాలంటూ ఇలా రైల్వే శాఖ తమకు తెలియకుండా నోటీసులు ఇవ్వడం సరికాదని ఏసుపాదం అన్నారు. అనాది కాలంగా బాపట్ల పట్టణ లో కొనసాగుతున్న సమాధుల తోటలో రక్షణ సైన్యం సంస్థ లో వుండే సంఘస్తులు మరణించినప్పుడు మండల ం లో ఉన్న అనేక రక్షణ సైన్యం సంఘాలు ఈ సమాధుల తోటను వినియోగించడం జరుగుతుందని ఏసుపాదం అన్నారు.దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు డాక్టర్ కాగిత వర ప్రసాద్, గేరా మణి భూషణ్, ప్రసాద్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, పల్లెం జీవన్, కాగిత సుందరదాస్, కోపూరి రత్న ప్రసాద్, మాతంగి డేనియల్, మాతంగి యేసుపాదం రక్షణ సైన్యం సేవకులు మరియు సంఘస్తులు పాల్గొనడం జరిగింది.

## అంబటిని పరామర్శించిన అశోక్ బాబు



అమృతలూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అమృతలూరు వైసీపీ గ్రామపార్టీ అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రామ్మోహనరావు మాతృమూర్తి,శతాధిక వృద్ధురాలు అంబటి వెంకట సుబ్బమ్మ గారు(107) బుధవారం రాత్రి స్వర్గస్థులైయారు.గురువారం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు అంబటి రామ్మోహనరావు ను ఆయన నివాసంలో కలసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అశోక్ బాబు వెంట పలువురు పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు మరో మూడు రోజులు అవకాశం



రేపల్లె మేజర్ న్యూస్: రైతులు 11 అంకెల యూనిక్ నెంబర్ తీసుకోవడానికి మరో మూడు రోజులు అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు గురువారం తెలిపారు. యూనిక్ నెంబర్ తీసుకోవడం వల్ల రైతులకు పిఎం కిసాన్ పథకం అన్నదాత సుఖీభవ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని వెంటనే రైతు సేవా కేంద్రాల్లో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి రైతులు యొక్క ఆధార్ కార్డు ఆధార్ కార్డుకు లింక్ అయినా మొబైల్ నెంబర్ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకుని వ్యవసాయ శాఖ అధికారులు సంపాదించి యూనిక్ నెంబర్ తీసుకుని ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి రైతు అందుకోవాలని ఏవో కోరారు.

# 27 నుంచి శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుండి మార్చి 5వ తేదీ వరకు జరుగుతాయని దేవాదాయ శాఖ మేనేజర్ ఎం శ్రీని వాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న ఉదయం బింది తీర్థం, అభిషేకాలు నిర్వహించబడతాయన్నారు. రాత్రి 10 గంటలకు కీర్తిశేషులు పంచమర్తి రత్నం, నాగభూ షణం వారి కుటుంబ సభ్యులచే ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 28న పుష్ప సేవ, రాత్రికి తిరువీదుల బాలాజీ, శ్రీధర్ లచే పొన్న మాను





ఉత్సవం, మార్చి 1న ఉదయం నిత్య హోమం బలిహరణ, రాత్రి 7 గంటలకు కూచిపూడి నృత్యం, రాత్రి భజన కార్యక్రమం, అనంతరం ఎదురుకోల ఉత్సవం, అనంతరం స్వామి వారాల దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతు ఒదన్నారు. 2న సాయ ంత్రం ఐదు గంటలకు కళ్యాణ మల్లేశ్వ రుని దివ్య రథోత్సవం, రాత్రి 10 గంటలకు సత్యహరిచంద్ర నాటకం జరుగుతుంద న్నారు. 3న నిత్య హోమం, 4న వసంతోత్సవం, రాత్రి 7 గంటలకు సహస్ర దీపోత్సవం, రాత్రి 10 గంటలకు భక్త చింతామణి నాటకం ప్రదర్శించబడుతుంద న్నారు. 5వ తేదీ సాయంత్రం 6 గంటలకు భజన కార్యక్రమం అనంతరం పవళింపు సేవ జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## ఫైర్ ఇంజన్‌ను మంజూరు చేయాలి



కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకే శవరావు మాట్లాడుతూ ప్రస్తుతం కంభంలో మూడు మండలాల కలిపి ఒక్క ఫైరు వాహనం పేరుకు మాత్రమే ఉందని మూడు మండలాలలో వేసవికాలంలో చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పేద ప్రజలు ఎంతో నష్టపోవడం జరుగుతుంది. కానీ కంభంలో ఉన్న ఫైర్ వాహనము శిథిలమైనందువలన ఎలాంటి ఉపయోగము లేకుండా అయిపోయి నందు వలన గురువారం డీజీ ఆఫీస్‌కి వెళ్లి డిజికి అలాగే ఎడిషనల్ డైరెక్టర్ ఉదయ్ కుమార్‌కి కంభం మండలానికి రెండు ఫైర్ ఇంజన్ వాహనములు మంజూరు చేయాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్‌అడిషనల్ డైరెక్టర్ మంజూరు చేస్తామని తెలిపారని చెన్నకేశవులు వెల్లడించారు



## భవితను మార్చే బలమైన ఆయుధం చదువు: తహసీల్దార్ రవినాయక్

బల్లికురవ, మేజర్‌న్యూస్: నేటి బాలల భవిష్యత్తును మార్చే బలమైన ఆయుధం చదువు అని తాసిల్దార్ రవి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు పంచాయతీ పరిధిలోని సుజాతనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ కఠినంగా శ్రమ పడే తత్వం, ఆత్మవిశ్వాసంతో ఎంతటి లక్ష్యాలనయినా విద్యార్థులు సాధించగలుగుతారన్నారు. తాను బాల్య దశలో అక్షరం నేర్చుకునేందుకు ఎదుర్కొన్న కష్టాలను విద్యార్థులకు వివరించారు. నిరుపేద నేపథ్యం నుండి దేశ అత్యున్నత స్థానాలను అధిరోహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవిత చరిత్రలను వారికి వివరించారు. పేదరికం అనేది ఒక తాత్కాలిక స్థితి మాత్రమేనని, ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రతిభ, పట్టుదల మాత్రమే, శాశ్వతమైనవి అన్నారు. పేదరికం వల్ల ఏ ఒక్కరి చదువు ఆగిపోకూడదని, నేడు పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సకల సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ అత్యున్నత స్థాయిలో నిలిచేందుకు తమ వంతు పోరాటం సాగించాలన్నారు. చదువుకునే సమయంలో కష్టాలు ఎదురైనా, ఎన్ని ఇబ్బం దులు తారాసపడిన, నిరుత్సాహపడకుండా, తాము ఎదు ర్కొన్న ప్రతి వైఫల్యాన్ని విజయానికి మొదటి సోపానంగా భావిస్తూ, కఠినమైన లక్ష్యాలను నిజం చేసుకునేందుకు, అకుంఠిత శ్రమతో, ఖచ్చితత్వంతో ముందుకు సాగాల న్నారు. విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవి నాయక్‌ను పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.



## వివాహ వేడుకల్లో నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమీత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం అర్చకులు కొల్లిపరశ్రీకృష్ణశర్మ కుమార్తె దుర్గాపావని వివాహ వేడుకలు గురువారం ప్రకాశంజిల్లా మద్దిపాడు మండలం గుల్లాపల్లి గ్రోత్ సెంటర్ శ్రీ కన్వెన్షన్ పంక్షన్ హాలునందు వైభవంగా జరిగాయి. ఈ సందర్భ ంగా మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాండ్ పోటీలలో ఏబీఆర్ కళాశాల ప్రతిభ



రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగం పట్ల కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ఏపీ ఆర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎల్ సుభాషిణి సూచించారు. గురువారం శ్రీ ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బుజ్జి బాబు సారథ్యంలో కళాశాల హ్యాండ్‌బాల్ జట్టు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరులో నిర్వహించిన అంతర్విశ్వ విద్యా లయ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో పోటీలలో కళాశాల జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన కళాశాల విద్యార్థులు మోర్ల ఆదిత్య (రెండవ సంవత్సరం బిఎస్సి ఫిజిక్స్) బొల్లి మురళీ కృష్ణ (రెండవ సంవత్సరం బీకాం కంప్యూటర్స్) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ అంతర్విశ్వ విద్యాలయ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికవడం అభినందనీయం అన్నారు. ఈ టోర్నమెంట్ తమిళనాడు రాష్ట్రంలోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వి ఐ టి), వెల్లూరు లో 17 మార్చి నుండి 21 మార్చి వరకు నిర్వహించబడనున్నదని ఫిజికల్ డైరెక్టర్ డా. ఎమ్ బుజ్జిబాబు తెలిపారు. ఐక్యుఏసి సమన్వయకర్త డా. ఎం. నరసయ్య, డాక్టర్ ఎం దాసు, అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వాలు నమోదు



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర జనసేన నాయకులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నెంబర్ దేవకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు జనసేన క్రియాశీల సభ్యత్వాల నమోదు పిఓసి వరికూటి నాగరాజు అధ్యక్షతన కార్యక్రమం లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా దేవకి వెంకటే శ్వర్లు మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి, నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో కంటే అధిక స్థాయిలో సభ్యత నమోదు కార్యక్రమం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పార్టీలలో కంటే భిన్నంగా జనసేనలో సామాన్య కార్యకర్తలు సైతం ఎమ్మెల్యేలుగా, ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్నారని తెలిపారు. జనసేన పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని దేవకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎలమందల రహీముల్లా, పామూరు మండల అధ్యక్షుడు దర్శి ఏడుకొం డలు, పిసిపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు, సిఎస్పురం మండల అధ్యక్షులు జాన పాటి రాజా, హెచ్ఎం పాడు మండల అధ్యక్షు లు ఆకుపాటి వెంకట్రావు, గవర్నమెంట్ హాస్ప టల్ డైరెక్టర్ అక్బర్, కనిగిరి నియో జకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు షేక్ బాషా, అంజి నాయుడు, శానం ఆంజనేయులు, వరికూటి నాగరాజు, వంశీకృష్ణ, ఐటి విభాగం కంచర్ల వంశీకృష్ణ, పిఓసి తదితరులు పాల్గొన్నారు.

## 'ఎంట్రప్రెన్యూర్షిప్ స్టార్ట్ అప్ అపర్చునిటీస్'పై సెమినార్



వేటపాలెం, మేజర్‌న్యూస్ : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాల జీ ఆధ్వర్యంలో "ఎంట్రప్రెన్యూర్షిప్ స్టార్ట్ అప్ అపర్చునిటీస్" అంశంపై సెమినార్ నిర్వహించారు. కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణ రాజు మరియు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మీనారాయణ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా జెడిఐసీ ఇండస్ట్రీస్ ఆఫీసర్ డాక్టర్ కె. జగదీష్ బాబు హాజరై విద్యార్థులకు ఉపన్యాసం ఇచ్చారు. స్టార్ట్ అప్ ప్రారంభించే విధానం, డిజైన్ ఇండస్ట్రీస్, డెవలప్‌మెంట్ అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహ కాలు వంటి అంశాలపై ఆయన వివరించారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని సూచిం చారు. అలాగే పరిశ్రమల స్థాపనలో అవసరమైన నైపుణ్యాలు, మార్కెటింగ్ విధానాలు, బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాలు, ప్రభుత్వ సబ్సిడీలు, స్టార్ట్ అప్ విధానాలు వంటి అంశాలను సవివ రంగా తెలియజేశారు. విద్యా ర్థులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకో వాలని పిలుపుని చ్చా రు. కళాశాల ప్రిన్సిపల్ డా. సి. సుబ్బారావు, డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) వనమా దొర నాగ సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ (అకాడమిక్స్) మరియు బీటెక్, ఎంబీఏ విభాగాల అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొ న్నారు. చివరగా విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

## ఓటర్ నమోదులో పారదర్శకతతో వ్యవహరించాలి

చీరాల, మేజర్‌న్యూస్ : నూతన ఓటర్ నమోదు, సవరణ, తొలగింపు కార్యక్రమాల్లో బిఎల్వోలు పారదర్శకత్వతో వ్యవహరించాలని ఆర్డీవో చంద్రశేఖర నాయుడు సూచించారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలసమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్ల నమోదు సవరణ జాబితాలో లోటు పాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ బూతు ఏజెంట్ల వివరాలు విధిగా తమకు అందజే యాలని కోరారు. మార్చి రెండవ వారం లోపు బూత్ ఏజెంట్ల వివరాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో చీరాల తహసిల్దార్ గోపికృష్ణ, వేటపాలెం తాసిల్దార్ గీతారాణి, చీరాల ఎంపీడీవో విజయశ్రీ, వేటపాలెం ఎంపీడీవో రాజేష్, చీరాల మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసెఫ్, టిడిపి నాయకులు కీర్తి ప్రసాద్, వైసీపీ నాయకులు భక్తులు అనిల్, జనసేన నాయకులు గూడూరు శివరాం, కాంగ్రెస్ నాయకులు అలీమ్, గుంటూరు ప్రభాకర్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు : డిఎస్పీ ఎం.డి. మొయిన్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంగా, పోలీసులు నియంత్రణ చర్యలను ముమ్మరం చేశారు. గురువారం డీఎస్పీ ఎం.డి. మొయిన్ స్థానిక గడియార స్తంభం సెంటర్, ముంతా వారి సెంటర్ వంటి పలు రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పర్యటించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ట్రావెల్స్ బస్సులు, ఆటోలు, బైక్లు, కార్లు వంటి వాహనాలను అనుమతి లేని ప్రదేశాల్లో నిలిపితే రోడ్డు రద్దీ పెరుగుతుందని గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల అక్రమ పార్కింగ్, పీక్ అవర్స్‌లో జామింగ్ వంటి సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ పెంచాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వద్ద వాహనాలను కచ్చితంగా గుర్తించిన స్టాండ్లు లేదా పిక్–అప్ పాయింట్ల వద్ద మాత్రమే ఆపాలని, లేకపోతే జరిమానాలు విధించి, అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా సౌకర్యవంతమైన రాకపోకలు సాధ్యమవుతాయని, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ సుబ్బారావు, ట్రాఫిక్ ఎస్ఐ పవన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## బధిరుల పాఠశాలలో ఘనంగా చప్పిడి వెంగళరావు జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు జన్మదిన వేడుకలు గురువారం ఒంగోలులో సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్థానిక గుడ్ న్యూస్ బధిరుల పాఠశాలలో చప్పిడి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మాల యువసేన ఆధ్వర్యంలో చప్పిడి వెంగళరావు జన్మదిన వేడుకలు జరిపారు. బర్తడే కేక్ కట్ చేశారు. అనంతరం చప్పిడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు దాసరి శివాజీ, రచయిత, కవి రెవ. చప్పిడి కోటేశ్వరరావు, మాలమహాసభ రాష్ట్ర కన్వీనర్ దండేల కృష్ణ, దళిత హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ ముప్పవరపు గోపి,మాల భేరి రాష్ట్ర అధ్యక్షులు మేడికొండ విద్యాసాగర్, దళిత సంఘాల నేతలు ఉన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు




మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మార్కాపురం జనసేన నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం వెంకట రమణ, తిరుమలశెట్టి మధు, కూరంగి రవి, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్, వీరిశెట్టి శ్రీనివాసులు, చాబోలు ఫణీంద్ర, ఇ.పిచ్చయ్య, రొడ్డ శ్రీను, వెలుగొండయ్య పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన అంగన్‌వాడీల రిలేదీక్షలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై పోరాటాన్ని కొనసాగించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వై.సత్యవతి అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. అంగన్వాడీల వేతనాల పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరహారదీక్షలను ఆమె రెండో రోజు ప్రారంభించారు. మద్దిపాడు కొండేపి ఉలవపాడు, కందుకూరు ప్రాజెక్టుల నుండి 20 మంది మంది రిలే నిరహారదీక్షలు చేసారు. వారికి సంఘీబావంగా వందమంది అంగన్వాడీలు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా నాయకులు జి. వెంకటేశ్వర్లు, ఎం సుభాన్ పోలమ్మ, ప్రసన్న, మధురవాణి, తదితరులు నాయకత్వం వహించారు.

## సత్యనారాయణ స్వామి పూజలో శిద్దా లక్ష్మీపద్మావతి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకుడు దేవత మహానంది మల్లీశ్వరి దంపతుల కుమారుడు భారత్ తేజ, వెంకట లక్ష్మి సాత్విక నూతన వధూవరుల గృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మహానంది, మల్లీశ్వరి దంపతులు లక్ష్మి పద్మావతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఎన్నో వ్యాధులను నివారించవచ్చని జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కొండ మూరు గ్రామ ఎస్సీ కాలనీని వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. కాలనీలో సైడ్ కాల వలు సక్రమంగా లేకపోవడం, కొన్నిచోట్ల రోడ్డుపైకి మురుగుపారటం, దుర్వాసనతో పాటు దోమలు కూడా అక్కడ ఉండటం ఆయన గమనించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, వెంటనే సైడ్ కాలువలు నిర్మించాలని, దోమలను నివారణ చేపట్టాలని కోరారు. బోర్ వెల్ లో నీరు సక్రమంగా రావటం లేదని దళితులు తెలియజేయడంతో ఆ బోర్డును పరిశీలించి వెంటనే దాన్ని రిపేర్లు చేయాలని కోరారు. వేసవికాలంలో కాలనీలలో నీటి ఎద్దడి లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పంగులూరు మండలంలో ఇప్పటికే 52 శాతం ఇంటి పనులు వసూలు చేశారని , ఇందుకుగాను 1.46 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. ఇంకా 48 శాతం ఇంటి పనులు వసూలు చేయాలని, దీనికి స్పెషల్ డ్రైవ్ టీమ్లు ఏర్పాటు చేసి ఐదు రోజుల్లో వసూలు చేయాలని అధికారులను వెంకటేశ్వరరావు ఆదేశించారు. ప్రకాశం జిల్లాలో మొత్తం ఇంటి పన్ను 45 కోట్లు ఉండగా, ఈపాటికి 25 కోట్లు వసూలు చేశామని, మార్చి నెలాఖరులోపు మిగతా మొత్తం వసూలు చేస్తామని ఆయన చెప్పారు. హరిత రాయబారులు తమకు కేటాయించిన ప్రతి ఇంటిని ప్రతిరోజు తప్పనిసరిగా సందర్శించాలని, తడి చెత్త - పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కోరారు. 8 గంటల పాటు పనిచేయాలని, గ్రామాల్లో పరిశుభ్రత తీసుకురావాలని అన్నారు. వీధులలో రోడ్లు పక్కల గాని ఎక్కడ గార్బేజి హిట్స్ ఉండకూ డదని బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్లు తగలబెట్ట కుండా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామం వెల్పుల ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీ లించారు. వర్మీ ప్రాసెసింగ్ పరిశీలించి తయార య్యింది నాణ్యమైన వర్మి కంపోస్ట్‌ను రైతులకు విక్రయించి పంచాయతీకి ఆదాయం సమకూరేలా చూడాలని వెంకటేశ్వరరావు తెలియజేశారు. మార్చి నెల ఒకటో తేదీ నుండి గ్రామాల్లో స్వచ్ఛతను తిరుగుతుందని ప్రజలు పొడి చెత్తను విక్రయించి ఇంటికి కావలసిన నిత్యవసర వస్తువులను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో కే.సుమంత్, పిడిఓ అనిల్ కుమార్, గ్రామ నాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భ్రమరాంబ చిన్న మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ



రేపల్లె మేజర్ న్యూస్:ఇసుకపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు దేవాలయ అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సి ఏ ఎఫ్ నిధుల నుండి మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 40 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ గురువారం భూమిపూజ చేశారు. ఈ పూజా కార్యక్రమములను అనువంశిక అర్చక స్వాములైన కొమ్మూరు కృష్ణ ప్రసాద్ పవన్ కుమార్ శర్మ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి దివి వెంకట అప్పలాచార్యులు,ఇసుకపల్లి పాలకేంద్రం ప్రెసిడెంట్ స్వతంత్ర తేజ కుమార్, నల్లూరి వెంకటేశ్వరరావు, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపా ధ్యక్షులు గుర్రం మురహరిరావు, కొమ్మూరు వెంకటేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, కేసాని రామకృష్ణ, సిటీ కేబుల్ ఎండి మాగంటి సాంబశివరావు, ఇసుకపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చందోలులో ఉద్యమి సభ్యత్వం నమోదు



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో జనసేన మండలపార్టీ అధ్యక్షుడు హుస్సేన్ బేగ్(దాదా) ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వ నమోదు గురువారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఇంచార్జి గాదె.వెంకటేశ్వర్లు, సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా) సయ్యద్ అన్సారీ, చల్లపల్లి యేసోబు, సయ్యద్ సద్దాం,జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలుషేక్ కరిమ, హసన్ బేగ్,షేక్ శరిభా తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్వో ఓబులేసును కలిసిన వీఆర్వో అసోసియేషన్ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసును ఏపి డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వో అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వోల పదోన్నతులు, సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. డిఆర్వోను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బొంతు సుధాకర్, సభ్యులు ఉన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే ధర్మరాజు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఉంగుటూరు శాసనసభ్యులు పంచభట్ల ధర్మరాజు అన్నారు. గురువారం వేమూరు మండలం చావలి గ్రామం లోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ నాయ కత్వంలో గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు అధ్యక్షతన జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు ధర్మరాజు, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పరిశీల కులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా గాదె వెంకటే శ్వరరావు సభ్యత్వము నకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిశీ లకులుగా ఇన్చార్జిగా నియమించిన ధర్మరాజు కు స్వాగతం పలుకు తూగతంలో మనం అధికారం లేనప్పటికీ ఉద్యమిస్తూ అధికా రాన్ని మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన ద్వారా రావటం జరిగిందని జనసేన కార్యకర్తలు ఉద్యమి నుండి సభ్యత్వం ద్వారా నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలని, వేమూరు నియోజకవర్గంలో వేరే పార్టీలో ఉన్న మనం తప్పనిసరిగా ప్రతి గడపకు వెళ్లితే సభ్యత్వాన్ని తీసుకుంటారని తెలిపారు జనసేన పార్టీ బలం పెరిగే ప్రక్రియ ఏంటో తెలియాలంటే సభ్యత్వం ముఖ్యమని అన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథంలో నడుస్తుందని, మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమైందని గ్రామాల అభివృద్ధి మన అధ్యక్షు లు ముఖ్య ఉద్దేశమని రూ.3 వేల కోట్లు 4000 కిలోమీటర్లు రోడ్లు,డ్రైనేజీ,వాటర్ లైన్, పంచాయతీలలో మౌలిక వసతులు కల్పిస్తున్నా రన్నారు.గ్రామాల అభివృద్ధికి మనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వేమూరు నియోజకవర్గం పార్టీ ఓటింగ్ బాగా ఉందని అది రుజువు కావాలంటే నియోజకవర్గంలోని 5 మండ లాల్లోని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సభ్యత్వ నమోదుకు కృషి చేయాలన్నారు.సమయం రెండు వారాలే ఉంది గనుక సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సోమరవుతు శివపద్దయ్య,దాసరి శ్రీనివాసరావు, వీ.కల్వగుప్త, వాగోలు రమేష్ బాబు,యాసం జగదీష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.